# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక: 264 హైదరాబాద్, 15-4-2026, బుధవారం పేజీలు: 12 వెల: 1.00


## ఓఆర్ఆర్‌పై ప్రమాదం.. ఇద్దరి మృతి.. ముగ్గురికి తీవ్రగాయాలు

అబ్దుల్లాపూర్‌మెట్: ఔటర్ రింగురోడ్డుపై నీటి ట్యాంకర్‌ను కారు ఢీకొట్టిన ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, ఆయన రెండేళ్ల కుమారుడు మృత్యువాత పడగా.. భార్యతో పాటు మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఔటర్ రింగు రోడ్డుపై మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. హనుమకొండకు చెందిన వేదప్రకాశ్ రెడ్డి(37) సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం హనుమకొండ నుంచి కారులో వేదప్రకాశ్.. తన భార్య హిమబిందు, రెండేళ్ల కుమారుడు అర్జున్‌తోపాటు బంధువు దుర్గాప్రసాద్ రెడ్డి, ఆయన భార్య శ్రీజతో కలిసి హైదరాబాద్ శివారులోని బొంగుళూరుకు బయలుదేరారు.

## ఈ దేశానికి మహాత్మాగాంధీ, అంబేద్కర్

# రెండు కళ్లలాంటి వారు

### మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం

### డా అంబేద్కర్ కు సీఎం రేవంత్ నివాళి

హైదరాబాద్ (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 14

కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపాదించిన ప్రొరేటా ప్రకారం నియోజకవర్గాల పెంపు జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోవడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, మహిళల సీట్ల సంఖ్య తగ్గి ఆ వర్గాలు నష్టపోతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అంతిమ లక్ష్యం రాజ్యాధికారం సాధించడమే అన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలకు విఘాతం కలుగుతున్న సందర్భంలో దళితులు, మేధావులు ఈ విషయంపై ఆలోచనలు చేయాలని పిలుపునిచ్చారు.

భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి , మంత్రులు ప్రజాప్రతినిధులతో కలిసి ట్యాంక్‌బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. "పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించి సమాజంలో సమాన విలువ, గౌరవం కల్పించిన నాయకుడు అంబేద్కర్ . మహిళా రిజర్వేషన్లతో నియోజకవర్గాల పెంపును ముడిపెట్టి కలగాపులగం చేయాలని ప్రయత్నిస్తున్నారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతోంది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పెంపు అని మొదట ప్రస్తావించారు. అభివృద్ధి



చెందిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని అభ్యంతరం వ్యక్తం చేస్తే దామాషా ప్రకారం 50 శాతం పెంచుతామని చెబుతున్నారు. ఆ ప్రాతిపదిక ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య అంతరాలను పెంచుతుంది. దక్షిణాదిలో సీట్లు తగ్గడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, మహిళలకు రిజర్వుడు సీట్లు తగ్గుతాయి. ఏ లెక్కన దక్షిణాది కోటాను తగ్గిస్తారు" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

"మహిళా రిజర్వేషన్ల పెంపుపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. చెప్పిన మాటపై నిలబడే ప్రభుత్వం మాది. చెప్పిన మాట ప్రకారం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేసి చూపించిన రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే. కులగణన చేస్తామని చెప్పాం. చేసి చూపించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. మంచి పనికి తెలంగాణ ప్రభుత్వం ముందుంటుంది. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన మాటలు ఆచరణలోకి రావాలంటే మన సీట్లను సాధించుకోవాలి. అప్పుడే మన హక్కుల కోసం మాట్లాడగలం. మేధావులు ఆలోచన చేయాలి" అని కోరారు. దళితులు, గిరిజనులు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు కల్పించవచ్చని మార్గదర్శకం చేసిన మహానాయకుడు అంబేద్కరు. విద్య ఒక్కటే అన్ని సమస్యల నుంచి మనల్ని విముక్తి చేస్తుందని, జీవితాల్లో వెలుగులు నింపుతుందని, సమాజంలో సరైన గౌరవం దక్కుతుందని బలంగా విశ్వసించారు. అంబేద్కర్ ఆలోచనే ప్రజాపాలన విధానం.

రక్తం చిందించకుండా శాంతితో యుద్ధాన్ని గెలవొచ్చని మహాత్మగాంధీ ప్రపంచ దేశాలకు చాటిచెబితే, ఆ దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పరిపాలించవచ్చని నిరూపించిన వారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్. ఈ దేశానికి మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ జోడించిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైంది. తెలంగాణ ఉద్యమంలో దళిత, గిరిజన, బడుగు,

మిగతా 12లో



## ఆర్టీసీలో సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: మంత్రి పొన్నం

హైదరాబాద్: భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఉద్యోగుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాలకు సంబంధించిన అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయని.. ఈ రెండు అంశాలు తప్ప మిగతా సమస్యలపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగులకు 2.1 శాతం డీఏ అమలులోకి తీసుకువచ్చామని.. ప్రస్తుతం ఎలాంటి డీఏ బకాయిలు పెండింగ్‌లో లేవన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ అంశం కూడా ఆలోచిస్తున్నామని తెలిపారు. సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు.



## ఇకపై లోక్‌సభలో 850 స్థానాలు..?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ నెల 16న రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. ఈ రెండింటి గురించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారం ఇచ్చింది. ఆ ప్రతులను వారికి పంపింది.

నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లు ప్రతిపాదనల ప్రకారం.. రాష్ట్రాల్లో 815 వరకు లోక్‌సభ స్థానాలు పెంచనున్నారు. కేంద్ర పాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలు పెరిగే అవకాశం ఉంది. దీంతో మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850కి చేరొచ్చని తెలుస్తోంది. లోక్‌సభలో ఇందుకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి చకచకా సీట్ల పెంపు కార్యక్రమం పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలు చేయనున్నట్లు తెలుస్తోంది.

సీట్ల పెంపు దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరుగుతాయని సమాచారం. జనగణన తర్వాత అందులో వచ్చిన లెక్కల ఆధారంగా దామాషా ప్రకారం సీట్ల పెంపునకు అనుమతిస్తే ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య తేడా వచ్చే అవకాశం ఉందని తొలినుంచి దక్షిణాది రాజకీయపార్టీలు ఆందోళన వ్యక్తంచేస్తున్న నేపథ్యంలో.. అన్ని రాష్ట్రాల్లో సగటున లోక్‌సభ, అసెంబ్లీ సీట్లు 50% పెంచాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనివల్ల అన్ని రాష్ట్రాలకూ ఇప్పుడున్న రాజకీయ ప్రాతినిధ్యం యథాతథంగా కొనసాగే అవకాశం ఉంటుందని సమాచారం.

సమావేశం కానున్న ఇండియా కూటమి..

నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై బుధవారం ఇండియా కూటమి నేతలు భేటీకానున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఈ సమావేశం జరగనుంది. బిల్లులో ప్రతిపాదించిన అంశాలపై సమాచారం అందిన నేపథ్యంలో.. వాటిపై చర్చించనున్నారు.




పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్-అమెరికా ద్వైపాక్షిక సహకారం, హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం గురించి వీరి మధ్య చర్చ జరిగింది.పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు.

## జాతీయ రహదారులపై కొత్త ఫీజు విధానం.. ఓవర్ లోడ్‌తో వెళితే..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 వాహనానికి అనుమతించిన బరువు కంటే అదనంగా ఉన్న భారాన్ని బట్టి జరిమానా వసూలు చేస్తారు. అనుమతించిన దాని కంటే పది శాతం ఓవర్‌లోడ్ ఉంటే జరిమానా ఉండదు. 10 నుంచి 40 శాతం వరకు ఓవర్‌లోడ్ ఉంటే సాధారణ టోల్ రుసుము కంటే రెండు రెట్లు అధికంగా వసూలు చేస్తారు. 40 శాతం కంటే ఎక్కువ ఓవర్‌లోడ్‌తో వెళితే నాలుగు రెట్లు అదనంగా టోల్ రుసుము విధిస్తారు ఓవర్‌లోడ్‌కు విధించే జరిమానాను ఫాస్టాగ్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది ఓవర్ లోడ్ ఎంత ఉందో లెక్కేసే యంత్రాలు టోల్‌ప్లాజా వద్ద ఉంటాయి. ఒకవేళ టోల్‌ప్లాజా వద్ద బరువు కొలిచే ఏర్పాటు లేకపోతే ఎలాంటి జరిమానా చెల్లించాల్సిన అవసరం ఉండదు.




## పోలీస్ అధికారినంటూ..

# ఏకంగా 67 పెళ్లిళ్లు..

హైదరాబాద్:భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14: శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో నకిలీ సీఐఎస్‌ఎఫ్ అధికారి బాగోతం వెలుగులోకి వచ్చింది. సీఐఎస్‌ఎఫ్ దుస్తులు వేసుకొని తాను సీఐఎస్‌ఎఫ్‌లో పనిచేస్తున్నానంటూ శ్రీకాకుళానికి చెందిన బాలకృష్ణ బురిడీ కొట్టిస్తున్నాడు. ఇప్పటివరకు 67 మంది మహిళలను పెళ్లిళ్ల పేరుతో మోసం చేసిన బాలకృష్ణ.. మ్యాట్రిమోనీ డాట్‌కామ్‌లో పోలీస్ అధికారుల వేషంతో యువతులకు వల వేసి మోసం చేస్తున్నాడు.కొన్ని రోజులుగా సీఐఎస్‌ఎఫ్ యూనిఫాం ధరించి ఎయిర్‌పోర్ట్‌లో హల్‌చల్ చేస్తోన్న శ్రీకాకుళానికి చెందిన బాలకృష్ణను అధికారులు అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.కాగా, డబ్బుల కోసం పెళ్లి చేసుకొని మహిళలను మోసం చేస్తోన్న నిత్య పెళ్లికొడుకుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. గత ఏడాది(2025) నవంబర్‌లో కూడా ఓ నిత్య పెళ్లి కొడుకుని భువనగిరి పట్టణ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఏపీలోని కడప పట్టణానికి చెందిన సోమవరపు సురేంద్ర తనకు మైనింగ్, పెట్రోల్‌బంక్, కన్సల్టెన్సీలు ఉన్నాయని చెబుతూ పలువురు మహిళలను నమ్మించి వివాహం చేసుకున్నాడు. క్రిస్టియన్ మ్యాట్రిమోనీ ద్వారా ఓ మహిళకు పరిచయమయ్యాడు. ఆమెను పెళ్లి చేసుకొని ఆమె వద్ద నుంచి రూ.15లక్షలు, 30 తులాల బంగారు నగలు తీసుకొని మోసం చేశాడు.అంతకు ముందు మరో మహిళను వివాహం చేసుకొని ఆమె నుంచి రూ.12 లక్షలు తీసుకున్నాడు. ఆ తర్వాత రూ.7లక్షలు ఇచ్చి ఆమెతో రాజీ చేసుకున్నారు. దాంతో పాటు మధ్యవర్తి జూపల్లి కిరణ్‌కుమార్ ద్వారా మరో మహిళ శైలజ వద్ద నుంచి పెళ్లి పేరుతో రూ.2.50 లక్షలు తీసుకొని మోసం చేశాడు. విజయవాడకు చెందిన రత్నకుమారిని కూడా పెళ్లి చేసుకొని రూ.2 లక్షలు ఇచ్చి వదిలించుకున్నాడు. నిందితుడు కరీంనగర్‌కు చెందిన మహిళను 2017లో వివాహం చేసుకొని 2020లో ఆమెకు విడాకులు ఇచ్చినట్లు విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు.

# నెక్ట్స్ ఏంటీ...

ఇస్లామాబాద్‌లో జరిగిన అమెరికా?ఇరాన్ చర్చలు ఏ ఒప్పందం లేకుండానే ముగియడంతో, రెండు దేశాల మధ్య దీర్ఘకాలిక శాంతి సాధ్యమా అనే ప్రశ్నలు మళ్లీ ఉత్పన్నమవుతున్నాయి.ఇరాన్, అమెరికా మధ్య చర్చలు విఫలం కావడంతో.. పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్ దళాలు మరోసారి ఇరాన్‌లోని అణు మౌలిక సదుపాయాలపై దాడులకు తెగబడే ప్రమాదం ఉంది. అదే జరిగితే యుద్ధం మరింత తీవ్రతరం అవుతుంది. హార్ముజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలు తిరిగి ప్రారంభం కాకపోతే.. చమురు రవాణా నిలిచిపోయి ఇంధనం ధరలు భారీగా పెరిగి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడనుంది. యుద్ధం పూర్తి స్థాయికి చేరడం, ఆర్థిక ఆంక్షల కారణంగా ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉంది.ఇస్లామాబాద్ చర్చలు విఫలం కావడంతో.. పశ్చిమాసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. అయితే చర్చల్లో మధ్యవర్తి పాత్ర పోషిస్తున్న పాకిస్థాన్.. పూర్తి స్థాయి యుద్ధం జరగకుండా తన వంతు ప్రయత్నాలు చేయొచ్చు. వాస్తవానికి చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తోంది ఇస్లామాబాద్ అయినప్పటికీ.. తెర వెనుక చక్రం తిప్పుతోంది చైనానే అని విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్ యుద్ధం వల్ల చైనాకు కొన్ని లాభాలు ఉన్నప్పటికీ.. దాడులు తీవ్రమైతే మాత్రం బీజింగ్‌కు ఆర్థికంగా భారీ నష్టాలు వచ్చే పరిస్థితి ఉంటుంది. దీంతో యుద్ధం తీవ్రతరం కాకుండా చూడటానికి చైనాతోపాటు రష్యా ప్రయత్నాలు చేసే అవకాశం ఉంది.అమెరికా, ఇరాన్ మధ్య మధ్యవర్తి పాత్రను పాకిస్థాన్ పోషించడంతో.. ఆ దేశ ప్రతిష్ఠ పెరిగిందని.. విశ్వగురువుగా చెప్పుకొనే మోదీ మాత్రం సైలెంట్ అయిపోయారని ప్రతిపక్షాలు ఎద్దేవా చేశాయి. భారత్ ఏకాకిగా మారితే.. పాకిస్థాన్ అందరి ప్రశంసలు పొందుతోందనే విమర్శలు వచ్చాయి. అయితే ట్రంప్ మొండి వైఖరి గురించి భారత్‌కు బాగా తెలుసు. అమెరికా అధ్యక్షుడి చేతిలో పాక్ పాలకులు కీలుబొమ్మగా మారిన వైనం కూడా అందరికీ తెలుసు. మరోవైపు తమ అగ్రనేతలను కోల్పోవడంతో ఇరాన్ ప్రతీకారంతో రగిలిపోతోంది. అణు కార్యక్రమం నుంచి పూర్తిగా వైదొలగడానికి ఇరాన్ ఏమాత్రం సుముఖంగా లేదు.అన్నింటికంటే ముఖ్యంగా 140 కోట్ల మందికిపైగా ఉన్న తమ ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత మోదీ సర్కారుపై ఉంది. ఇదే భారత ప్రభుత్వం తొలి ప్రాధాన్యం కూడా. అదే సమయంలో యుద్ధం వల్ల తలెత్తే నష్టాలు కూడా భారత్‌కు బాగా తెలుసు. అందుకే చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అమెరికా, ఇరాన్‌లను పదే పదే కోరింది. కానీ తన ప్రయోజనాలు, ఇరు వర్గాల మొండి వైఖరి, తెర వెనుక చైనా పాత్రను దృష్టిలో ఉంచుకొని మధ్యవర్తిత్వం వహించడానికి భారత్ ముందుకు రాలేదు. అయితే ఇప్పుడు పరిస్థితి చేయి దాటిపోయే ప్రమాదం వస్తే మాత్రం భారత్ మరింత చొరవ తీసుకునే అవకాశం లేకపోలేదు.పాకిస్తాన్ ప్రభుత్వ అధికారులు చర్చలకు ముందు ఆశాజనక వ్యాఖ్యలు చేశారు.ఇతరుల కంటే భిన్నంగా తమపై రెండు పక్షాలకూ నమ్మకం ఉందని అన్నారు.అమెరికా ప్రతినిధి బృందం నాయకుడు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఆశావహంగా ఉన్నప్పటికీ, ఆదివారం రాత్రి వరకు జరిగిన చర్చల అనంతరం, ఎటువంటి ఒప్పందం కుదరలేదని ప్రకటించారు.ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలు 1979 విప్లవం తర్వాత ఇరాన్?అమెరికా మధ్య జరిగిన అత్యున్నత స్థాయి చర్చలు"అమెరికా అధ్యక్షుడు డొనల్డ్ ట్రంప్ ఎప్పుడూ కఠినమైన భాషను ఉపయోగించారు. ఇరాన్ ఓడిపోయిందని, ఇరాన్ లొంగిపోవాలని ట్రంప్ అన్నారు. వాన్స్ కూడా అదే తరహాలో "టెహ్రాన్ మా షరతులకు అంగీకరించాలి" అని అన్నారు. ఎందుకంటే సంఖ్యలను పరిశీలిస్తే, ఇరాన్ గణనీయంగా సైనికులను కోల్పోయింది. వారి అగ్రనేతలు పలువురు హత్యకు గురయ్యారు" అని లీస్ అన్నారు.అయితే ఇరాన్ అలాంటి హెచ్చరికలకు లొంగే అవకాశం చాలా తక్కువని, లొంగిపోయేందుకు సిద్ధపడి ఇస్లామాబాద్ చర్చలకు రాలేదని దూసెట్ చెబుతున్నారు.తాను ఈ యుద్ధంలో ఓడిపోయాననుకుని ఇస్లామాబాద్‌కు రాలేదు, నిజానికి తాను గెలుస్తున్నానని ఇరాన్ భావిస్తోంది. తనకు బలమైన స్థానం ఉందని నమ్ముతోంది. ఇంకా ప్రతిదాడులు చేస్తూనే ఉంది. హార్ముజ్ జలసంధిని కూడా వ్యూహాత్మకంగా ఉపయోగించగలిగింది'' అని లీస్ వివరించారు.ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చల నుంచి కొన్ని సానుకూల సంకేతాలు ఉన్నాయని బ్రిటన్ మాజీ ఇరాన్ రాయబారి నికోలస్ హాప్టన్ భావిస్తున్నారు.''రెండు పక్షాలు ఈ చర్చలను నిర్మాణాత్మకంగా నిర్వహించినట్టుగా కనిపిస్తోంది. రోజులో చాలా సేపు చర్చించారు. ఆ చర్చల్లో సాంకేతిక వివరాలు, అలాగే సాధారణ అంశాలపై కూడా లోతైన చర్చలు జరిగాయి" అని ఆయన అన్నారు.ఇస్లామాబాద్‌లో "గరిష్ఠ డిమాండ్లు" పెట్టుకున్నప్పటికీ, వాటి మధ్య చాలా వ్యత్యాసం ఉన్నప్పటికీ, భవిష్యత్తులో మరిన్ని చర్చలు జరుగుతాయని రెండు పక్షాలు భావిస్తున్నట్టుగా ఆయన చెబుతున్నారు.''చివరికి ఒప్పందం అంటూ కుదిరితే, అది 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా కుదుర్చుకున్న ఒప్పందం కంటే కూడా మరింత సంక్లిష్టంగా, కొత్త అంశాలతో ఉండే అవకాశం ఉంది" అని ఆయన పేర్కొన్నారు.ఈ దఫా చర్చల్లో ఇరాన్ విశ్వాసాన్ని పొందడంలో అమెరికా విఫలమైందని విమర్శిస్తూ, ఇంకా మరిన్ని చర్చలకు అవకాశం ఉందని ఈ చర్చల్లో పాల్గొన్న ఇరాన్ ప్రతినిధి బృందం అధిపతి మొహమ్మద్ గాలిబాఫ్ ట్వీట్ చేసినట్టు నాజీ రాశారు.అలాగే ఇరాన్, అమెరికా ప్రతినిధుల మధ్య పాకిస్తాన్ ద్వారా పరోక్ష చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం లభించింది.అయితే వీటిని అధికారికంగా అమెరికా లేదా ఇరాన్ ధ్రువీకరించలేదు.ప్రస్తుతం వాషింగ్టన్ నుంచి వెంటనే ఉద్రిక్తతలు పెరుగుతాయా అనే ప్రశ్నకు కొంతమంది నిపుణులు లేదు అని సమాధానమిస్తున్నారు. గ్లోబల్ ట్రేడ్‌పై ప్రభావం, నాయకత్వ నిలకడ, యురేనియం నిల్వలు వంటి అంశాల కారణంగా ఇరాన్ ఇంకా అమెరికాపై ప్రభావం చూపే బలమైన స్థితిలోనే ఉందని వారంటున్నారు.బంతి ఇప్పుడు అమెరికా కోర్టులో ఉంది" అని కూడా పేర్కొంది.''కఠినమైన ఒత్తిడి ఇరానీయులను తాము తప్పనిసరిగా షరతులు అంగీకరించాల్సిన స్థితికి తీసుకురాలేకపోయిందనే వాదన వినిపిస్తోంది.చర్చలు విఫలమవడంతో ట్రంప్ నేవల్ బ్లాకేడ్‌కు ట్రంప్ సిద్ధమయ్యారు. ఇది జనవరిలో వెనెజ్వెలా మాజీ అధ్యక్షుడు నికొలాస్ మదురోను తొలగించే ముందు కనిపించిన పరిస్థితితో సమానమని అంటున్నాయి.దీనికి సూచనగా.. చర్చలు కొనసాగుతున్న సమయంలోనే హార్ముజ్ జలసంధిని తెరవడానికి సురక్షిత సముద్ర మార్గం ఏర్పాటు చేయడం గురించి అమెరికా సైనిక ఉన్నతాధికారి ఒకరు ప్రకటన విడుదల చేశారు.ఇది అమెరికా మళ్లీ ఇరాన్‌పై బాంబింగ్ మొదలుపెట్టడంతో జరుగుతుందా అన్నదానిపై స్పష్టత లేదు.మొదటిది, ఇలాంటి యుద్ధాన్ని తిరిగి మొదలుపెడితే అమెరికా ప్రజలకు నచ్చని పరిస్థితి ఏర్పడవచ్చు.దీర్ఘకాలిక యుద్ధం వల్ల దేశంలో పరిస్థితులు ఎలా ప్రభావితమవుతాయో ట్రంప్‌కు తెలుసు. ముఖ్యంగా నవంబర్‌లో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ధరలు ఇంకా పెరిగితే అది రాజకీయంగా సమస్య అవుతుంది.రెండవ విషయం ఏంటంటే ఈ విధానం పనిచేయదు. ఎందుకంటే ఇరాన్ ప్రతిదాడి చేస్తుందని దూసెట్ చెప్పారు.

# మంత్రులపై చంద్రబాబు ఆగ్రహం

## కేబినెట్ మార్పు చేర్పుల సమీకరణాలు -

విజయవాడ, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులపై ప్రదర్శిస్తున్న అసహనం కేవలం పరిపాలనాపరమైన కోపమే కాకుండా, రాబోయే భారీ రాజకీయ మార్పులకు సంకేతంగా కనిపిస్తున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా ఇటీవలి కేబినెట్ సమావేశంలో కేబినెట్ అజెండా మీడియాకు లీక్ అవ్వడంపై ఆయన స్పందించిన తీరు, మంత్రుల పనితీరుపై ఆయన ఇస్తున్న రేటింగ్స్.. త్వరలోనే ఏపీ మంత్రివర్గంలో మార్పుచేర్పులు ఉండబోతున్నాయనే అంచనాలను బలపరుస్తున్నాయి సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో, అజెండాలోని కీలక అంశాలు అధికారికంగా వెల్లడించక ముందే మీడియాలో రావడంపై చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన దివంగత ఎన్టీఆర్ హయాంలో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేశారు. బడ్జెట్ వివరాలు లీక్ అయినందుకు ఎన్టీఆర్ మొత్తం మంత్రివర్గాన్నే రద్దు చేసిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ.. గోప్యత పాటించలేని మంత్రులు ఉంటే ఎంత, లేకపోతే ఎంత అని నిలదీశారు. ఇది మంత్రులకు ఇచ్చిన ఆఖరి హెచ్చరికగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తోంది . సాధారణంగా చంద్రబాబు తన గత అనుభవాల దృష్ట్యా, ప్రభుత్వం సగం కాలం పూర్తి చేసుకునే సమయానికి మంత్రుల పనితీరుపై ఒక సమగ్ర నివేదిక సిద్ధం చేస్తారు. ప్రస్తుతం మంత్రుల గ్రాఫ్, ప్రజల్లో వారి ఇమేజ్, శాఖలపై పట్టు వంటి అంశాలను ఆయన నిశితంగా గమనిస్తున్నారు. ఎవరైతే ఆశించిన స్థాయిలో పని చేయడం లేదో, వారిని తప్పించి కొత్త రక్తానికి అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది.రాబోయే మూడు నాలుగు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలను సెమీఫైనల్స్‌గా భావిస్తున్న బాబు, పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు సమర్థులైన నేతలకు మంత్రి పదవులు ఇవ్వాలని భావిస్తున్నారు. కేబినెట్ అజెండాను కూడా ముందస్తుగా చదువుకోకుండా వస్తున్న మంత్రులపై ఆయన అసంతృప్తిగా ఉన్నారు. ఎన్నికల సమయానికి ప్రజల్లో మంచి మైలేజ్ ఉన్న నేతలతో కూడిన కొత్త టీమ్ ను రంగంలోకి దించే అవకాశం ఉంది.అజెండా కాపీలు ఎవరు లీక్ చేస్తున్నారో, ఏ మంత్రులు మీడియా ప్రతినిధులతో అతిగా సాన్నిహిత్యం నెరుపుతున్నారో తనకు తెలుసని చంద్రబాబు సంకేతాలిచ్చారు. ఇది మంత్రులలో ఒక రకమైన భయాన్ని కల్పించింది. కేవలం లీకులే కాకుండా, శాఖా పరమైన నిర్ణయాల్లో జాప్యం, కేంద్ర పథకాల అమలులో నిర్లక్ష్యం వంటివి కూడా బాబు అసహనానికి కారణమయ్యాయి.ఈసారి మంత్రివర్గ మార్పుల్లో నారా లోకేష్ మార్క్, అలాగే కూటమి ధర్మం ప్రకారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనలు కూడా



కీలకం కానున్నాయి. యువ నేతలకు ప్రాధాన్యత పెంచడం, సామాజిక సమీకరణాలను సమతుల్యం చేయడం ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో వంటి అంశాల ఆధారంగా కొత్త మంత్రుల ఎంపిక ఉండవచ్చు. పనితీరు బాలేని సీనియర్లను పార్టీ బాధ్యతలకు పరిమితం చేసి, చురుకైన వారిని కేబినెట్‌లోకి తీసుకునే అవకాశం మెండుగా ఉంది. చంద్రబాబు సీరియస్ లుక్ వెనుక ఒక పెద్ద క్లీనింగ్ ప్రాసెస్ దాగి ఉందని అర్థమవుతోంది. పరిపాలనలో క్రమశిక్షణ తప్పితే ఎంతటి వారినైనా తప్పిస్తాననే సందేశాన్ని ఆయన బలంగా పంపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపే లేదా రెండేళ్ల పాలన ముగిసిన వెంటనే ఏపీ కేబినెట్‌లో భారీ మార్పులు జరగడం దాదాపు ఖాయమని చెప్పవచ్చు.

# ఏపీలో కొత్తగా మరో 30 ఇండస్ట్రియల్ క్లస్టర్లు

కడప, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

ఏపీ ప్రభుత్వం మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట కొత్తగా మరో 30 ఇండస్ట్రియల్ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. గతంలో 20 కస్టర్లు ఏర్పాటు చేయగా.. వాటికి తోడు మరో 30 కలిపి మొత్తం 50 రానున్నాయి. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనల్ని కేంద్రానికి కూడా పంపింది. ఇప్పటికే ఆయా జిల్లాల్లో భూముల్ని కూడా గుర్తించారు అధికారులు.ఆంధ్రప్రదేశ్ మీదుగా కేంద్రం మూడు ఇండస్ట్రియల్ కారిడార్లను అభివృద్ధి చేస్తోంది. విశాఖపట్నం-చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయి. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ మొదటి దశ పనులు ముగింపు దశకు చేరాయి. చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో నోడ్‌లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. హైదరాబద్-బెంగళూరు కారిడార్ పరిధిలోని అనంతపురం, కర్నూలు జిల్లాలో పారిశ్రామిక నోడ్‌లను అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే ఈ మూడు కారిడార్ల వెంట 20 ఇండస్ట్రియల్ కస్టర్లను ప్రభుత్వం అభివృద్ధం చేసింది. వీటితో పాటుగా మరో 30 క్లస్టర్లను అభివృద్ధి చేయాలని టార్గెట్ పెట్టుకుంది.ఈ మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట 30 ఇండస్ట్రియల్ కస్లర్టలను అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న 20 క్లస్టర్లకు ఈ 30 కలిపితే 50 క్లస్టర్లు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. కొత్తగా తెరపైకి తీసుకొచ్చిన ఈ 30 క్లస్టర్ల కోసం అధికారులు దాదాపు 1.31 లక్షల ఎకరాల భూమిని కూడా గుర్తించినట్లు తెలుస్తోంది. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన క్లస్టర్లు.. శ్రీకాకుళం జిల్లాలో 2, విశాఖపట్నం జిల్లాలో 4, కృష్ణాలో 1, గుంటూరు జిల్లాలో 1, నెల్లూరు జిల్లాలో 3, తిరుపతి జిల్లాలో 5, చిత్తూరు జిల్లాలో 4, అనంతపురం జిల్లాలో 3, శ్రీసత్యసాయి జిల్లాలో 1, కడప జిల్లాలో 3, కర్నూలు జిల్లాలో 1, ప్రకాశం జిల్లాలో 2 ఉన్నాయి. ఈ ఇండస్ట్రియల్ క్లస్టర్లను పొరుగు రాష్ట్రాల్లోని ప్రధాన రాష్ట్రాలకు కనెక్ట్ చేసేలా ప్లాన్ చేస్తోంది.రాష్ట్రంలో ఈ మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట దాదాపు 74,583 ఎకరాల ముంపు భూముల్ని గుర్తించి వాటిలో 27వేల ఎకరాలను సేకరించారు. తీర ప్రాంతం వెంట దాదాపు 56,608 ఎకరాలు అందుబాటులో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది.. ఇప్పటికే 36వేల434 ఎకరాలను సేకరించింది. ముంపు ప్రాంతాల్లో 15.. తీర ప్రాంతం వెంట మరో 15 క్లస్టర్లు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ భూముల్ని ఇండస్ట్రియల్ క్లస్టర్ల కోసం ఉపయోగించుకోవాలని భావిస్తున్నారు. ప్రధానంగా మారిటైంకు సంబంధించిన పరిశ్రమల్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ క్లస్టర్ల ఏర్పాటుపై ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపారు.. కేంద్రం అవసరమైన నిధులు కేటాయించనుండగా.. కొంత వాటాను ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది.

# కాలువలోకి దూసుకుపోయిన కారు

## ప్రయాణికులు సురక్షితం

తిరుపతి భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

ఆగి ఉన్న ఆటోను ఢీకొనికారు మురికి కాలువలోకి చొచ్చుకెళ్ళింది. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెన్నై హాస్పిటల్ ఎదురుగా ఘటన జరిగింది. ఒక ఓ హిజ్రా ను పెళ్లి చేసుకొని జీవిస్తున్న భార్యాభర్తలు మద్యం మత్తులో డ్రైవ్ చేయడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదం నుండి బయటపడ్డ ఇరువురు సురక్షితంగా వున్నారు.

# ఒంగోలులో దారుణం!.

## తల్లినే నిప్పంటించిన కన్నకొడుకు.

.ప్రకాశం జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఒంగోలులోని గద్దలగుంట రామాలయం ఎదురుగా ఉన్న ఇంట్లో ఓ మహిళను ఆమె కన్నకొడుకే నిప్పంటించినట్టు సమాచారం. ఈ ఘటనలో మంటల్లో తీవ్రంగా కాలిపోయిన మహిళ అక్కడికక్కడే మృతి చెందింది.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. విషయం తెలిసిన ఒంగోలు ఒకటో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# సింగపూర్ ట్రైనింగ్ మంత్రులు

విజయవాడ, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

ఈ నెల 21 నుంచి 27 వరకు తొమ్మిదిమంది మంత్రులు సింగపూర్‌లో పర్యటిస్తారు. తొమ్మిదిమంది మంత్రుల్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ, వ్యవయసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, ఆర్ అండ్ బీశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నారు. ఈ తొమ్మిది మంత్రులతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి సీనియర్ అధికారులు కూడా సింగపూర్ వెళ్లబోతున్నారు.రాష్ట్ర ఆర్థిక వృద్ధి, సుపరిపాలన, ప్రజలకు మెరుగైన సేవలతో పాటుగా ఇతర అంశాలపై నైపుణ్యాలు పెంచుకునేందుకు శిక్షణ కోసం మంత్రులు సింగపూర్ వెళ్లబోతున్నారు. ఈ పర్యటనలో మంత్రులకు ప్రతిరోజూ ఒక ప్రత్యేక అంశంపై శిక్షణ ఉంటుంది. ఈ తొమ్మిదిమంది మంత్రులు సింగపూర్‌లో శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ ఇచ్చే లీడ్ ట్రైనర్లుగా వ్యవహరిస్తారని తెలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్వర్ణాంధ్ర 2047 విజన్ అమలులో భాగంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.మొదటిరోజు మంత్రులకు నేషనల్ ఫస్ట్ అంశంపై శిక్షణ ఉంటుంది.. ఈ అంశంపై నిపుణులు వివరిస్తారు. రెండో రోజు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ విభాగాలతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు దగ్గరయ్యే అంశంపై ట్రైనింగ్ ఉంటుంది. మూడో రోజు అత్యవసర పరిస్థితులు ఎదురైతే.. ఆ సంక్షోభాలను ఎలా ఎదుర్కోవాలో శిక్షణ ఉంటుంది. నాలుగో రోజు డిజిటల్ గవర్నమెంట్, సాంకేతిక పరిజ్ఞానం అమలుపై ట్రైనింగ్ ఇస్తారు. ఐదో రోజు ఆర్థిక వృద్ధిపై శిక్షణ ఉంటుంది.. ఆరో రోజు పొలిటికల్ రెస్పాన్సిబులిటీ, ప్రజల్లో నమ్మకం కలిగించే అంశంపై ట్రైనింగ్ ఇస్తారు. ఏడో రోజు యాక్షన్ ప్లాన్‌పై చర్చిస్తారు.. ఆ రోజుతో సింగపూర్‌లో ఏపీ మంత్రుల శిక్షణ ముగుస్తుంది.

# రాజకీయ ప్రత్యర్థులు... వ్యాపారంలో మిత్రులు

విశాఖపట్టణం, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

ధికార టిడిపిలో మిలాఖత్ రాజకీయాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కొంతమంది టీడీపీ ఎమ్మెల్యేలు వైసీపీకి చెందిన మాజీ నాయకులతో చేతులు కలిపి పలు వ్యాపారాలు చేస్తున్నట్టు పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు అందాయి. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకంగా కొంతమంది నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్లాంటి రాజకీయాలను సహించేది లేదని కూడా ఆయన తేల్చి చెప్పారు. అంతేకాదు ప్రస్తుతం తెరమీదకు వచ్చిన అనేక అంశాలను ఆయన ప్రస్తావిస్తూ భవిష్యత్తులో ఇట్లాంటి రాజకీయాలు చేసే వారిని పక్కన పెడతానని కూడా హెచ్చరించారు.ఈ పరిణామం టిడిపిలో తీవ్ర చర్చనీయాంసంగా మారింది. అలాగని చంద్రబాబు చెప్తున్నట్టుగా ఇప్పటికి ఇప్పుడు వైసీపీ నాయకులను వదిలేసే పరిస్థితి కనిపించడం లేదు. ఉదాహరణకు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో వైసిపి మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మద్యం వ్యాపారం చేస్తున్న ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి తెలియకుండా చక్రం తిప్పుతున్నారని వార్తలు వచ్చాయి. ఇక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రైస్ మిల్లింగ్ వ్యాపారంలో కూడా వైసీపీకి చెందిన మాజీ మంత్రులు నేతలతో నాయకులు మిలాఖత్ అయ్యారని ప్రభుత్వానికి సమాచారం చేరిందిఅలాగే ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూడా వైసీపీ మాజీ మంత్రితో కలిసి కొందరు టిడిపి ఎమ్మెల్యేలు వ్యాపారం చేస్తున్నారని సమాచారం. ఇక ఉత్తరాంధ్రలోనూ ఇటువంటి రాజకీయాలకు కొదవ లేకుండా పోయింది. మొత్తంగా చూస్తే రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు చెబుతున్న దానికి భిన్నంగా కొందరు నాయకులు అడుగులు వేస్తున్నారు. అయితే ఇలాంటి సందర్భంలో వివాదాలు వచ్చినప్పుడు మాత్రమే నాయకుల పేర్లు బయటకు వస్తున్నాయి. మిగిలిన చోట్ల సర్దుకుపోయే పరిస్థితి కనిపిస్తోంది.ఇటీవల విశాఖపట్నంలో ఓ కీలక కంపెనీకి భూములు సేకరించే అంశం వివాదానికి దారి తీసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వైసిపి నేత సహాయం తీసుకుని రైతులను ఒప్పించిన వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసింది. అయితే ఇది మంచి పరిణామం కాబట్టి ప్రభుత్వం కూడా పెద్దగా పట్టించుకోలేదు. అయితే తర్వాత కాలంలో ఏ మాజీ మంత్రితో చేతులు కలిపి భూములు ఇప్పించారో అదే మాజీ మంత్రితో కలిసి ఇసుక వ్యాపారంలో సదరు టిడిపి నాయకులు పనిచేస్తున్నారని తెలిసి పార్టీ అధిష్టానం విస్మయానికి గురైంది. దీంతో అటు ఎవరిని ఏమీ అనలేక ఇటు సమర్థించుకోలేక క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులపై పార్టీ అంతర్మథనం చెందుతోంది. ఇది ఎన్నాళ్లు కొనసాగుతుందనేది చూడాలి.

# కాశీ యాత్రలో గాయపడ్డ బి. యాలేరు గ్రామస్తులు

అనంతపురం భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

కాశీ యాత్రకు వెళ్లిన ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన పలువురు ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించి.. వారికి మెరుగైన వైద్యం అందించి స్వస్థలానికి చేర్చే విధంగా చర్యలు చేపట్టారు. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన 48మంది గ్రామస్తులు బస్సులో కాశీయాత్రకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో భాగంగా కాశీ గోపిగంజ్ టోల్గేట్ కి 59 కిలోమీటర్ల దూరంలో ఒక రోడ్డు ప్రక్కన వంట చేసుకునేందుకు బస్సును ఆపారు. రోడ్డుకు చాలా దూరంలో వంట చేసుకుంటుండగా.. ఒక టిప్పర్ వాహనం వేగంగా వచ్చి బస్సును ఢీకొంది. బస్సు సమీపంలో వంట చేస్తున్న వారిపై దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో ఏడు మంది గాయపడ్డారు. వెంటనే వారిని సమీపంలోని గోపీగంజ్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించారు. అక్కడున్న యాత్రికులతో మాట్లాడి ఏం జరిగిందన్నది తెలుసుకున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ దృష్టికి ఈ ప్రమాద ఘటనను తీసుకెళ్లి.. బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు వారిని స్వస్థలాలకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు కలెక్టర్ కూడా వెంటనే స్పందించి తన మిత్రుడైన అక్కడి జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. బాధితులంతా క్షేమంగా ఉన్నారని కేవలం 7 మందికి మాత్రమే గాయాలైనట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. వారిని స్వస్థలానికి తీసుకొచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు. గ్రామస్తులు కానీ వారి బంధువులు కానీ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. కాశీ ప్రయాణానికి వెళ్లిన వారంతా సురక్షితంగా ఉన్నట్లు సునీత తెలిపారు.

# బాబాసాహెబ్ ఐడియాలజీ నిరంతరం మనమధ్యే వుంటుంది

హైదరాబాద్ భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:



భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా లిబర్టీ సర్కిల్ లోని ఆయన విగ్రహానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం అర్ధరాత్రి నివాళులర్పించారు. ది యునైటెడ్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని బాబాసాహెబ్ బర్త్ డే కేక్ కట్ చేసారు.

కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిదంటే అది బాబాసాహెబ్ అంబేద్కర్ బిక్షే. ఆర్టికల్ 3 అనే శక్తి ఇవ్వటం కారణంగే తెలంగాణ ఏర్పాటుకు పునాది పడింది. అంబేద్కర్ అంటే సాధారణ వ్యక్తి కాదు. ఆయన ఒక ఐడియాలజీ. ఈ భూమి మీద ఎవరైనా యాంటీ అంబే?డ్కర్ ఉన్నారంటే అది రేవంత్ రెడ్డి మాత్రమే. బాబా సాహెబ్ 135 వ జయంతి సందర్భంగానైనా ఆయనకు బుద్ధి వచ్చి పేదలకు మంచి చేయాలి. ఇప్పటికీ కూడా ప్రతి చోట దళితులు, మహిళలపై ఆకృత్యాలు ఇంకా పెరుగుతున్నాయి. రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ కట్టినా సరే దళితులే భూములు కోల్పోతున్నారు. దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను ప్రభుత్వాలు లాక్కుంటున్నాయి. ఈ పరిస్థితిని సవరించుకుంటూ పేదల భూములను కాపాడుకుంటూ ముందుకు వెళ్లాల్సిన సందర్భం ఇది. మనం వెలుగుమట్లలో చూశాం. పరిగిలో కూడా అసైన్డ్ భూములనే పెద్ద ఎత్తున తీసుకుంటున్నారు. అక్కడ 12 వందల ఎకరాలు సేకరిస్తే అందులో వెయ్యి ఎకరాలు అసైన్డ్ భూములే. బాబా సాహెబ్ అంటేనే ధైర్యం. ఆయనిచ్చిన ధైర్యంతో పేదవాళ్లకు న్యాయం చేసేలా ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నారు. ఈ భూమి మీద ఎవరైనా యాంటీ అంబేద్కర్ ఉన్నారంటే అది రేవంత్ రెడ్డి మాత్రమే. బాబా సాహెబ్ 135 వ జయంతి సందర్భంగానైనా ఈ ప్రభుత్వానికి బుద్ది రావాలి. వాళ్లు పేదల పక్షాన నిలబడాలి. అంబేద్కర్ గారంటే ఒక సాధారణ మనిషి కాదు. ఆయన ఒక ఐడియాలజీ, ఒక థాట్. ఆయన ఐడియాలజీ నిరంతరం మన మధ్యనే ఉంటుందని అన్నారు.

# రోజా సెకండ్ ఇన్నింగ్స్...

చెన్నై, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి రోజా వేరే ఆలోచనతో ఉన్నట్టు కనిపిస్తున్నారు. ముఖ్యంగా తమిళ రాజకీయాలను ఒక ఆప్షన్ గా పెట్టుకున్నారు. ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనను విస్మరిస్తే వెంటనే తమిళ రాజకీయాల్లోకి వెళ్లాలని ఆలోచన చేస్తున్నట్టు ఉన్నారు. ఎందుకంటే రోజాకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వచ్చే ఎన్నికల్లో సీటు దక్కుతుందా లేదా అనే అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న నగరిలో టిడిపి పట్టు బిగిస్తోంది. మరోవైపు రోజా నాయకత్వాన్ని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ క్యాడర్ వ్యతిరేకిస్తోంది. అందుకే జగన్మోహన్ రెడ్డి పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి జీవన్మరణ సమస్యలాంటివి. అందుకే టిక్కెట్ల విషయంలో ఎటువంటి మొహమాటాలకు పోదలుచుకోలేదు జగన్మోహన్ రెడ్డి.మొన్నటి ఎన్నికల్లోనే రోజాకు నగిరి టికెట్ వస్తుందా లేదా అన్న అనుమానాలు వెంటాడాయి. అయితే ఈసారి తప్పకుండా రోజాను తప్పించాల్సిందేనని ఆ జిల్లాకు చెందిన సీనియర్ మాజీమంత్రి ఒకరు గట్టిగానే జగన్మోహన్ రెడ్డిని కోరుతున్నట్లు తెలుస్తోంది. మొన్నటి ఎన్నికల్లోనే రోజాకు టికెట్ వద్దని వారించారట. కానీ ఆమెకు టికెట్ ఇవ్వకపోతే నెగిటివ్ ఫీడ్బ్యాక్ వెళుతుందని భావించి జగన్మోహన్ రెడ్డి ఆమెకు టికెట్ ఇచ్చారు. అయితే ఈసారి మాత్రం ఆమెకు టికెట్ లేదని స్పష్టంగా తెలుస్తోంది. అందుకే సెకండ్ ఆప్షన్ గా రోజా తమిళ రాజకీయాలను ఎంపిక చేసుకున్నారు. తాజాగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డిఎంకె తరపున ప్రచారం చేస్తున్నారు రోజా. ఇదంతా ముందు చూపులో భాగమేనని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది.రోజా భర్త సెల్వమణి తమిళ దర్శకుడు. అక్కడ సినిమా రంగంతో పాటు రాజకీయ రంగాల్లో ఆయనకు పరిచయాలు ఎక్కువ. రోజా సైతం తమిళనాడులో నటిగా గుర్తింపు పొందారు. ఆమె ఆది నుంచి సీఎం స్టాలిన్ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ వస్తున్నారు. ఆమెను స్టాలిన్ సోదరిగా చూస్తారు. ఒకవేళ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏపీలో మొండి చేయి చూపితే.. వెంటనే తమిళ రాజకీయాల్లో ఎంట్రీ ఇవ్వాలని రోజా భావిస్తున్నారట. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం భిన్నంగా ఆలోచిస్తోంది ఆమె విషయంలో. ఒకవేళ పార్టీలో కొనసాగితే కొనసాగని.. లేకుంటే వెళ్లిపోని అని సింపుల్ గా తీసుకుంటుందట. పైగా ఏపీ రాజకీయాలతో విసిగిపోయిన రోజా.. సెకండ్ ఇన్నింగ్స్ తమిళ రాజకీయాలు అని పొలిటికల్,సినీ వర్గాల్లో ఒక చర్చ నడుస్తోంది. చూడాలి ఆమె ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటుందో..

==============

# తమిళ ఎన్నికలకు ధురంధర్ లింక్

చెన్నై, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటీఫికేషన్ ఇచ్చింది. ఇందులో మూడు రాష్ట్రాలు కేరళ, పాండిచ్చేరి, అస్సాం రాష్ట్రల ఎన్నికలు ముగిశాయి. తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ రెండు రాష్ట్రాలు చాలా కీలకంగా మారాయి. బెంగాల్‌లో పాగా వేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. ఇక తమిళనలడులో అన్నాడీఎంకేతో కలిసి పోటీ చేస్తోంది. ఇక్కడ నామినేషన్లు పూర్తయ్యాక అన్ని పార్టీలు ప్రచారంపై దృష్టి పెట్టాయి. డీఎంకే, ఏఐఏడీఎంకే లాంటి ద్రవిడ పార్టీలు ఓటర్లను ఆకర్షించేందుకు వ్యూహాలు రూపొందిస్తుంటే, హిందీ సినిమా 'దురంధర్' ద్రవిడవాద పార్టీను భయపెడుతోంది.దురంధర్ సినిమా అంటే పాకిస్తాన్ భయపడాలి. ఇందులో భారత దేశభక్తి, పాకిస్తాన్‌లో మన ఏజెంట్లు చేస్తున్న ఆపరేషన్లతో ఇప్పటికే పాకిస్తాన్ హడలెత్తిపోతోంది. సినిమాను నిషేధించింది. తమిళనాడులోని ద్రవిడవాద పార్టీలు సినిమా విడుదలను ఆపమని కోర్టుల్లో పిటిషన్లు వేశాయి. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో కూడా రిలీజ్ చేయవద్దని డిమాండ్ చేశాయి. ఎన్నికలయ్యే వరకు ఆపాలని వాదించాయి, ఎందుకంటే సినిమా బీజేపీకి అనుకూల ఓట్లు తెచ్చి, మిత్రపక్షాలకు లాభం చేస్తుందని భావిస్తున్నాయి.సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోర్టు పిటిషనర్లు పార్టీ ప్రయోజనాలు ప్రభావితం చేసే సీన్లు న్యాయస్థానానికి చూపించలేకపోయాయి. సినిమాలో భారత గొప్పతనం, పాకిస్తాన్ రహస్య కార్యకలాపాలు మాత్రమే ఉన్నాయని, ఎన్నికలపై ప్రభావం లేదని కోర్టు తీర్పు ఇచ్చింది. సాక్ష్యాలు లేకుండా విడుదల ఆపడం అన్యాయమని న్యాయస్థానం పేర్కొంది.దేశభక్తి అంశాలు బీజేపీకి మాత్రమే లాభమని ద్రవిడ, విపక్ష పార్టీలు భావిస్తున్నాయి. దురంధర్ పాకిస్తాన్‌ను భయపెట్టాలని, తమిళనాడులో ద్రవిడ పార్టీలను కూడా భయపెట్టుతుందని వాదన. హిందీ సినిమా తమిళ ప్రేక్షకులను ప్రభావితం చేసి, ఓటింగ్ పద్ధతులను మార్చవచ్చని ఆందోళన. హిందీ అంటే తమకు నచ్చదని చెప్పే ద్రవిడ పార్టీలు హిందీ వర్షన్ కూడా విడుదల కావొద్దని భావించాయి.కోర్టు తీర్పు వ్యక్తి స్వేచ్ఛ, మీడియా హక్కులకు బలం. ద్రవిడ పార్టీలు ఈ వివాదాన్ని ప్రచారంలో ఉపయోగించుకుని, 'హిందీ ఆధిపత్యం' వాదన చేయవచ్చు. 'దురంధర్' విడుదలైతే, ఎన్నికల్లో బీజేపీ, మిత్రాలకు చిన్న ప్లస్, విపక్షాల వైఖరి కారణంగా సినిమా మొత్తం ఫలితాలపై ప్రభావితం చూపకపోవచ్చు.

# ప్లేట్ ఫిరాయించి... అలా దొరికిపోయాడు

హైదరాబాద్,భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

అక్రమార్కులను.. దుర్మార్గులను.. మోసగాళ్లను ఇలా ఎంతోమందిని పోలీసులు జైలుకు పంపించి ఉంటారు. వారు చేసే అన్యాయాల మీద ఉక్కు పాదం మోపి ఉంటారు. కానీ ఈ తరహా మోసాన్ని ఎన్నడూ చూసి ఉండరు. కనీసం సినిమాల్లో కూడా వాళ్లు ఎరిగి ఉండరు. ఎందుకంటే మోసంలో ఇతడు పీహెచ్డీ కాదు, అంతకుమించి చేశాడు. తన నరనరంలో మోసాన్ని జీర్ణించుకున్నాడు. చివరికి పోలీసులను బురిడీ కొట్టించబోయి.. లాస్ట్ మినిట్ లో దొరికాడుహైదరాబాద్ నగరంలో సాయంత్రం దాటితే చాలు పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపడతారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఖరీదైన ప్రాంతాలలో రాత్రిపూట విస్తృతంగా తనిఖీలు చేపడతారు.. తాగుబోతులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తారు. భారీ తాగుబోతులకు జరిమానా విధిస్తారు. అంతకుమించితే వాహనాలను సీజ్ చేసి.. కోర్టుకి ఈడుస్తారు. ఇది రొటీన్ ప్రక్రియ. డ్రంకెన్ డ్రైవ్ లో ఎంతటి తోపులైనా సరే దొరికి పోవాల్సిందే. ఎందుకంటే హైదరాబాద్ పోలీసులు వేసే స్కెచ్ చాలా ఉంటుంది మరి. కానీ ఇతడు ఏకంగా పోలీసులకే చుక్కలు చూపించాడు.హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతంలో పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా.. ఓ కారు అతివేగంగా వచ్చింది. దీంతో పోలీసులు ఆ వాహనాన్ని ఆపారు. దాని నడుపుతున్న వ్యక్తిని పరీక్షించారు. ఈలోగా పోలీసులు మరో వ్యక్తి వాహనాన్ని ఆపారు. అతడిని తనిఖీ చేస్తుండగా.. ఈ కారు నెంబర్ ప్లేట్ మారడాన్ని గమనించారు. ఒకసారిగా పోలీసులు ఆశ్చర్యపోయారు. ఇలా ఎలా జరుగుతుందంటూ తమలో తామే ప్రశ్నించుకున్నారు. చివరికి ఆ కారులో ఉన్న వ్యక్తిని కిందికి దింపి.. నెంబర్ ప్లేట్ మార్చే విధానాన్ని చూసి ఒకరకంగా షాక్ గురయ్యారు.అతడి మోసాన్ని గ్రహించిన పోలీసులు కిందికి దింపి.. అదుపులోకి తీసుకున్నారు. ఆ వాహనాన్ని సీజ్ చేశారు. అంతేకాదు అందులో ఉన్న టెక్నాలజీ.. పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంతవరకు తెలంగాణ పోలీస్ చరిత్రలోనే ఇటువంటి సంఘటన జరగలేదని తెలుస్తోంది. చలాన్ తప్పించుకునేందుకు.. డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిపోతే పోలీసులకు పట్టు పడకుండా ఉండడానికి అతడు ఈ మోసానికి తెరలేపినట్టు తెలుస్తోంది. నెంబర్ ప్లేట్ మార్చడానికి అతడు ప్రత్యేకంగా పరికరాలను సమకూర్చుకున్నాడు. దీనికోసం భారీగానే ఖర్చు పెట్టాడు. ఇంత ఖర్చు పెట్టే బదులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే బాగుంటుంది కదా అని నెటిజన్లు సోషల్ మీడియాలో పేర్కొంటున్నారు.

# బీహార్ కొత్త సీఎంగా సమ్రాట్ ?

పాట్నా, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

రాజ్యసభ ఎంపీగా ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తదుపరి ముఖ్యమంత్రి, మంత్రులు ఎవరన్న దానిపై ఉత్కంఠత నెలకొంది. అలాగే నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఏ తేదీన అన్న దానిపై కూడా ఉత్కంఠత కొనసాగుతోంది. అయితే.. ఈ నెల 14 న ముఖ్యమంత్రి పదవికి నితీశ్ రాజకీనామా చేయనున్నట్లు తాజా సమాచారం. అదే రోజు కొత్త ముఖ్యమంత్రి, మంత్రివర్గం కూడా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తోంది.అంతేకాకుండా కొత్త మంత్రివర్గంలో ఎవరెవరు మంత్రులుగా ప్రమాణం చేస్తారు? అన్న దానిపై కూడా మబ్బులు వీడిపోతున్నాయి. జేడీయూ, బీజేపీ మధ్య ఇప్పటికే ఫైనల్ లిస్ట్ తయారైందని అంటున్నారు. తాజా సమాచారం ప్రకారం కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌదరి అయ్యే అవకాశాలున్నాయి. అదే విధంగా జేడీయూ కోటాలో డిప్యూటీ సీఎంగా నిశాంత్ కుమార్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

నిశాంత్ కుమార్ డిప్యూటీ సీఎం, విజయేంద్ర యాదవ్, విజయ్ కుమార్ చౌదరి, శ్రవణ్ కుమార్, అశోక్ చౌదరి, లేసీ సింగ్, మదన్ సహానీ,

జమా ఖాం, సునీల్వీరందరి అనుభవం, రాజకీయంపై వున్న పట్లును పూర్తిగా పరిశీలించిన తర్వాతే వీరికి మంత్రి పదవులు కట్టబెట్టాలన్న కసరత్తు నడిచింది.

15 న కొత్త కేబినెట్ ప్రమాణ స్వీకారం?

15 న కొత్త కేబినెట్ ప్రమాణ స్వీకారం వుంటుంది. చివరి కేబినెట్ భేటీ నితీశ్ అధ్యక్షతన జరగనుంది. ఆ తర్వాత జేడీయూ శాసనసభా పక్షం సమావేశం జరగనుంది. ఇందులో రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం చర్చిస్తారు. మరీ ముఖ్యంగా నితీశ్ కుమార్ పాత్రపై కూడా చర్చ జరగనుంది.

## నెక్లెస్ రోడ్లో గ్రూప్-1 ఆఫీసర్స్ సెక్లాథాన్ కార్యక్రమం

హైదరాబాద్ ఏప్రిల్ 14,

గ్రూప్-1 ట్రైనింగ్ ఆఫీసర్స్ ఆధ్యర్యంలో సెక్లాథాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, మర్రి చెన్నరెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ శాంతికుమారి, జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, కోర్సు డైరెక్టర్ అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వాకిటి శ్రీహరి గ్రూప్ ఆఫీసర్స్ సెక్లాథాన్ ను జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైజింగ్ తెలంగాణ నినాదం వ్యాప్తి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఆలోచనతో గ్రూప్-1 ఆఫీసర్స్ సైక్లాథాన్ నిర్వహించారు. ఈ సైక్లాథాన్ లో 200 మంది గ్రూప్-1 ట్రైనింగ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# వైసీపీ సెంటిమెంట్ వర్కౌటవుతుందా

నెల్లూరు,భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

సీపీ సెంటిమెంట్ తో జనం ముందుకు వెళుతుంది. అది ఎంత వరకూ సక్సెస్ అవుతుందో తెలియదు కానీ... ప్రాంతాల వారీగా వైసీపీ ఆ ప్రాంత ప్రధాన సమస్యలపై ఉద్యమం చేస్తూ తిరిగి పుంజుకోవాలని చూస్తుంది. చూసేందుకు ఇది మంచి స్ట్రాటజీలాగే కనిపిస్తుంది. దీంతో ఆ ప్రాంత నేతలు బయటకు వస్తున్నారు. అలాగే ప్రజల్లోకి కూడా పార్టీ బలంగా వెళ్లగలుగుతుంది. అంటే రెండు రకాలుగా పార్టీకి ప్రయోజనమేనని అంటున్నారు. జగన్ నిర్దేశించిన మేరకు ఇటు రాయలసీమలోనూ, అటు ఉత్తరాంధ్రలోనూ వేర్వేరు సమస్యలపై వైసీపీ పోరాటం చేయడం రానున్న ఎన్నికల్లో తమకు కలసి వస్తుందని వైసీపీ గట్టిగా భావిస్తుంది.ఉత్తరాంధ్రలో ఇటీవల మూలాపేట పోర్టు నిర్మాణాన్ని నిలిపివేయడంపై వైసీపీ నేతలు ఆందోళనకు దిగారు. తాము అధికారంలో ఉండగా 70 శాత పనులు పూర్తి చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మూలాపేట పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేయకుండా నిధులన్నీ అమరావతి నిర్మాణానికే ఖర్చు పెడుతుందని సెంటిమెంట్ ను ఆ ప్రాంత ప్రజల్లో కలిగించేలా నేతలు మాట్లాడారు. నిధులన్నీ ఒక్క ప్రాంతానికే ఖర్చు చేస్తే మిగిలిన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయని వారు ప్రశ్నిస్తూ గత ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో కోల్పోయిన పట్టును తిరిగి సంపాదించే పనిలో వైసీపీ పడిందని భావించాలి.మరొకవైపు రాయలసీమ ఎత్తిపోతల పథకంపై వైసీపీ ఇటీవల ఆందోళనకు దిగింది. తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడికి సీమ ప్రాంత ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందంటూ సీమలోని అన్ని జిల్లాల్లో సభలను, సమావేశాలను, ఆందోళనలను నిర్వహిస్తున్నారు. అన్నీ ఒకే చోట కేంద్రీకరిస్తూ, చివరకు రైతుల ప్రయోజనాలను కూడా పట్టించుకోవడం లేదని వైసీపీ నేతలు జనంలోకి వెళుతున్నారు. ఇలా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో వేర్వేరు సమస్యలపై ప్రజల్లోకి వెళుతూ ఆందోళనలు చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని చేస్తున్న ప్రయత్నం ఏ మేరకు ఫలిస్తుందో చూడాలి.



# మృత్యువు అంచున ఉన్న వ్యక్తికి పునర్జన్మనిచ్చిన 'ఖాకీ' హీరోలు

## డయల్ 100 కాల్‌కు మెరుపువేగంతో స్పందన

## ఉరితాడు నుండి ప్రాణాన్ని లాక్కొచ్చిన పోలీసులు

## సమయస్ఫూర్తితో ప్రాణాలు రక్షించిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర

బాన్సువాడ, ఏప్రిల్ 13: బాన్సువాడ పట్టణంలో సోమవారం నాడు ఒక ఉత్కంఠభరితమైన సంఘటన చోటుచేసుకుంది. ఆస్తి పంపకాల విషయంలో తనకు అన్యాయం జరిగిందని మనస్తాపం చెందిన గూడెం గల్లికి చెందిన రంగరి వెంకటి (55), ఆత్మహత్యే శరణ్యమని భావించి ఉరి వేసుకునే ముందు డయల్ 100కు సమాచారం అందించారు. క్షణాల్లో స్పందించిన పోలీసులు మృత్యువుతో పోరాడుతున్న ఒక నిండు ప్రాణాన్ని కాపాడి మానవత్వాన్ని చాటుకున్నారు.?సమాచారం అందిన వెంటనే బ్లూ కోల్ట్స్ సిబ్బంది రంగంలోకి దిగారు. స్థానికుల సహాయంతో ఖచ్చితమైన చిరునామాను సేకరించిన పోలీసులు, లోపల గడియ పెట్టుకున్న తలుపులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా పగలగొట్టారు. అప్పటికే వెంకటి ఉరి వేసుకొని కొన ఊపిరితో వేలాడుతుండటం గమనించి, తక్షణమే అతడిని కిందికి దించి ప్రాథమిక చికిత్స అందిస్తూ హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. సకాలంలో వైద్య సాయం అందడంతో బాధితుడు ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు.?విధి నిర్వహణలో అత్యంత సాహసాన్ని, సమయస్ఫూర్తిని ప్రదర్శించి ప్రాణాలను కాపాడిన పోలీసు కానిస్టేబుల్ డి. నవీన్ మరియు హోంగార్డ్ రాములులను జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

## గులాబీ దళం రివర్స్ గేర్

# బీఆర్ఎస్ పార్టీ పేరు మార్చే ఆలోచనలో కేసీఆర్..?



హైదరాబాద్: భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

బీఆర్ఎస్ పార్టీ మళ్లీ టీఆర్ఎస్‌గా మారుతుందా అనే అంశం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. వరుస ఎన్నికల్లో ఎదురైన పరాజయాలు, పార్టీ కేడర్ నుంచి వస్తున్న ఒత్తిడి నేపథ్యంలో అధిష్టానం కీలక నిర్ణయం తీసుకునే దిశగా కదులుతోందనే ప్రచారం వేగంగా విస్తరిస్తోంది. టీఆర్ఎస్ అనే పేరుతోనే ప్రజల్లో బలమైన గుర్తింపు ఏర్పడిందని, ఆ పేరును మార్చిన తర్వాతే పార్టీకి గడ్డుకాలం మొదలైందనే అభిప్రాయం పలువురు నేతలు బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాబోయే ఎన్నికల్లో తిరిగి బలపడాలంటే పాత పేరుకే మళ్లాలని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. 2001లో కేసీఆర్ తెలంగాణ ఉద్యమ లక్ష్యంతో పార్టీని స్థాపించిన తర్వాత టీఆర్ఎస్ పేరు ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. నీళ్లు, నిధులు, నియామకాల వంటి అంశాలతో ప్రజల్లో సెంటిమెంట్‌ను పెంచుకున్న ఆ పార్టీ,

తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014, 2018 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించి అధికారాన్ని నిలబెట్టుకుంది. టీఆర్ఎస్ అంటే తెలంగాణ, తెలంగాణ అంటే టీఆర్ఎస్ అనే స్థాయిలో ఆ బ్రాండ్ గుర్తింపు ఏర్పడింది. అయితే 2022 డిసెంబర్ 9న పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చుతూ జాతీయ రాజకీయాల్లో అడుగుపెట్టాలనే లక్ష్యంతో కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా విస్తరించాలనే ఉద్దేశంతో పలు రాష్ట్రాల్లో పర్యటనలు చేసి రైతు అజెండాను ముందుకు తెచ్చారు.అయితే ఈ మార్పు తర్వాత పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అధికారాన్ని కోల్పోవడం, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కకపోవడం వంటి పరిణామాలు పార్టీని వెనక్కి నెట్టాయి. ఉపఎన్నికల్లో కూడా ఆశించిన ఫలితాలు రాకపోవడం, కేడర్‌లో అసంతృప్తి పెరగడం గమనార్హం. బీఆర్ఎస్‌గా మారిన తర్వాత తెలంగాణ సెంటిమెంట్ దూరమైందని, ప్రజలు పార్టీ నుంచి దూరమయ్యారనే అభిప్రాయం బలపడుతోంది. గులాబీ జెండా, టీఆర్ఎస్ పేరుతో ఉన్న అనుబంధాన్ని

కోల్పోవడం రాజకీయంగా నష్టమేనని పార్టీ లోపలే చర్చ జరుగుతోంది.ఇక పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఈ చర్చను మరింత వేడెక్కించాయి. మంచిర్యాల జిల్లాలో జరిగిన కార్యక్రమంలో పార్టీ పేరు మార్పుపై కేడర్ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో ఎప్పుడూ ఈ అంశంపై మాట్లాడని ఆయన ఇప్పుడు స్పందించడం వెనుక వ్యూహం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీని తిరిగి టీఆర్ఎస్‌గా మార్చితే జాతీయ రాజకీయాల నుంచి కొంత దూరం కావాల్సి వస్తుందని, రాష్ట్ర రాజకీయాలపైనే దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు.ఇటీవల చోటుచేసుకున్న వివిధ పరిణామాలు కూడా పార్టీకి ప్రతికూలంగా మారాయి. అగ్ని ప్రమాదాలు, అకాల వర్షాలు, పలు వివాదాలు, నిరుద్యోగ సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై వచ్చిన విమర్శలు ప్రజల్లో వ్యతిరేకతను పెంచాయి. ఎన్నికల్లో వరుస పరాజయాలు పార్టీపై ప్రభావం చూపించాయి. జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని

చేసిన ప్రయత్నాలు కూడా ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో పార్టీ భవిష్యత్తుపై కీలక నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇదే సమయంలో కవిత కొత్త పార్టీ స్థాపనకు సిద్ధమవుతున్నారనే ప్రచారం కూడా రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తోంది. ఈ నెల 25న పార్టీని ప్రకటించే అవకాశముందని సమాచారం రావడంతో బీఆర్ఎస్ కేడర్‌లో కొత్త చర్చ మొదలైంది. ఒకవైపు కొత్త పార్టీ ప్రభావం, మరోవైపు ఇప్పటికే ఉన్న అసంతృప్తి మధ్య పార్టీ పేరు మార్పు అంశాన్ని ముందుకు తెచ్చారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కేడర్ దృష్టి మరల్చేందుకు లేదా ఐక్యతను కాపాడేందుకు ఈ వ్యూహం ఉపయోగపడుతుందా అనే కోణంలో కూడా విశ్లేషణ జరుగుతోంది.మొత్తానికి బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్‌గా మారుతుందా లేదా అనే ప్రశ్నకు సమాధానం పార్టీ అధినేత తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉంది. పేరు మార్పు ద్వారా పాత వైభవాన్ని తిరిగి సాధించగలదా? లేక ఇది కేవలం వ్యూహాత్మక చర్చగానే మిగిలిపోతుందా? అన్నది రాబోయే రోజుల్లో స్పష్టతకు రానుంది.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్

## రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### ఘనంగా బాబాసాహెబ్ కు నివాళి

విజయనగరం, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు విజయనగరంలో ఘనంగా జరిగాయి. ?మంగళవారం స్థానిక బాలాజీ జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా ఇంచార్జి కలెక్టర్ సేథు మాధవన్, విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ పాలవలస యశస్వి, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, మున్సిపల్ కమిషనర్ బాలాస్వామి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎం.అన్నపూర్ణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వరరావు, ఇతర ఉన్నతాధికారులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగంలోని రైట్ టు లివ్, రైట్ టు ఈక్వాలిటీ, రైట్ టు స్పీచ్ వంటి ప్రాథమిక హక్కుల వల్ల సమాజంలో ప్రతి వర్గానికి, ప్రతి కులానికి సమానత్వం మరియు గౌరవం లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ?చిన్నతనంలో తాను ఎదుర్కొన్న వివక్షను మరెవరూ ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ నిరంతరం శ్రమించారని గుర్తుచేశారు. నేడు వెనుకబడిన వర్గాల కుటుంబాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయంటే అది ఆయన కల్పించిన రాజ్యాంగ ఫలాలేనని స్పష్టం చేశారు. ప్రతి ఏటా ప్రభుత్వం తరపున ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని, భావితరాలకు ఆయన ఆశయాలను, గొప్పతనాన్ని తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

మైలవరం భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

మైలవరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు, శాసనసభ్యుని కార్యాలయం నందు గల అంబేద్కర్ చిత్రపటానికి, మైలవరం మాలపల్లి ఆదంపురం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, విఘ్నేశ్వర హోటల్ ఎదురుగా గల అంబేద్కర్ విగ్రహములకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగు యువత ఆధ్వర్యంలో పూలమాలలు వేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు...

ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ మాట్లాడుతూ చిన్నతనం నుండి ఎన్నో ఇబ్బందులు పడుతూ జీవితములో అంటరానితనం,కుల వివక్షత ఎదుర్కొని, ఉన్నతమైన చదువులు చదివి భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగమై కులం మతాలకు అతీతంగా భారతదేశంలోనే గర్వించదగ్గ, కొనియాడదగిన నాయకుడుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి నిలిచారని ఆయన పోరాటం ఆయన ఆసియా సాధనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి మనిషి ఉన్నతమైన చదువులు చదివి, ఉన్నతమైన స్థానంలో నిలవాలని, అంబేద్కర్ గారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని జీవించాలన్నారు. భారతదేశంలోనే అత్యధిక ఆధారణ, అభిమానం కలిగిన నాయకులలో ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు. అందుకనే అంబేద్కర్ ని భారత దేశ ఐకానిక్ స్టార్ అంటారన్నారు...



## ఎక్సైజ్ కానిస్టేబుళ్ల బదిలీల ప్రక్రియను చేపట్టాలి

హైదరాబాద్ ఏప్రిల్ 14,

గత ఎనిమిది ఏళ్లకు పైగా బదిలీలకు నోచుకోని ఎక్సైజ్ కానిస్టేబుళ్ల బదిలీల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం పట్ల బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు సమాచారంలో మాట్లాడుతూ.... ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్ మీద జరుగుతున్న ప్రచారాన్ని బీసీ పొలిటికల్ జేఏసీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు.ఐఏఎస్ స్థాయి అధికారులు ఆ విధంగా ఎక్కడ మాట్లాడడం జరగదని, ఒకవేళ కమిషనర్ హరి కిరణ్ తప్పుగా మాట్లాడడం జరిగితే అట్టి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తామని అన్నారు. ఈ వ్యవహారంలో అక్రమ ప్రమోషన్ తో వచ్చిన ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి పెన్ డౌన్ చేస్తామని మాట్లాడటం విడురంగా ఉందన్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాలుగు ఏళ్లు కనబడకుండా పోయిన లచ్చిరెడ్డి నేడు నీతి వాక్యాలు మాట్లాడడం సరికాదని, లచ్చిరెడ్డి నాలుగేళ్ల పాటు ప్రభుత్వం కన్నుగప్పి వేతనం పొందడం జరిగిందని విమర్శించారు. ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీస్తున్న లచ్చిరెడ్డికి నాలుగేళ్లపాటు మెడికల్ లీవ్ ఏ విధంగా మంజూరు అవుతుందని ప్రశ్నించారు. సమాచార హక్కు చట్టం ద్వారానే లచ్చిరెడ్డి అక్రమాలను, అక్రమ వేతనం పొందినట్లు, అక్రమంగా ప్రమోషన్ పొందినట్లు ఆధారాలు సేకరించి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. లచ్చిరెడ్డి అక్రమ పదోన్నతి వ్యవహారంలో ప్రభుత్వం స్పందించకపోతే హైకోర్టులో రిట్ వేయడం జరుగుతుందన్నారు. తహసీల్దారుగా పనిచేసినప్పటి నుంచి నేటి వరకు లచ్చిరెడ్డి అక్రమాల చిట్టా తమ దగ్గర భద్రంగా ఉందని హెచ్చరించారు. హరికిరణ్ పై జరుగుతున్న కుట్రల వ్యవహారంలో

ప్రభుత్వ స్పందించి విచారణ చేపట్టాలని, అదేవిధంగా లచ్చిరెడ్డి అక్రమాలపై కూడా ప్రభుత్వం విచారణ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## స్నేహితుల దాడిలో యువకుడి మృతి



హైదరాబాద్ భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:

పాతబస్తీలో హత్య కేసు నమోదయింది. తలబ్కట్టా ప్రాంతంలో స్నేహితుడి దాడిలో గాయపడిన సయ్యద్ అబ్దుల్ ఖాదర్ అలీ (వయస్సు 20 సంవత్సరాలు, వృత్తిరీత్యా ఆటో డ్రైవర్) చికిత్స పొందుతూ మృతి చెందాడు. సయ్యద్ అబ్దుల్ ఖాదర్ అలీ ప్రతిరోజూ తన స్నేహితులతో కలిసి గంజాయి, మద్యం సేవించేవాడు. ఈరోజు అతని స్నేహితుడు ఖాదర్ ఇంటికి వచ్చాడు. గొడవ జరుగుతున్నప్పుడు ఖాదర్ తన స్నేహితులతో కలిసి గంజాయి సేవించాడు. స్నేహితుల దాడిలో మృతుడు ఖాదర్ గాయపడి కిందపడిపోయాడు. స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఖాదర్ మరణించాడు.

హత్య జరిగినట్లు సమాచారం అందుకున్న భవానీ నగర్ పోలీసులు ఆసుపత్రికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. భవానీ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా ముందుకు సాగుతాం: ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

ఎస్.కోట/ఎల్.కోట, ఏప్రిల్ 14:

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, అణగారిన వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఎస్.కోట మరియు ఎల్.కోట జంక్షన్ల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమసమాజ స్థాపన కోసం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ గారు చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని కొనియాడారు. ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పేద, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ గారు చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.అంబేద్కర్ గారి సిద్ధాంతాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టాలని ఆమె పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, నియోజకవర్గంలో విద్య, వైద్యం మరియు మౌలిక సదుపాయాల కల్పనలో అణగారిన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

## వీ ఆర్ కు మీర్ పేట సిఐ శంకర్ కుమార్ నాయక్

హైదరాబాద్ ఏప్రిల్ 14,

మీర్పేట్ సీఐ శంకర్ కుమార్ నాయక్ ను హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ హెడ్ క్వార్టర్స్ కు అటాచ్ చేసారు. పెద్ద మొత్తంలో డబ్బులు మరియు మద్యం బాటిల్లు వసూలు చేస్తున్నట్టు వరుస ఆరోపణలు రావడంతో నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇటీవల ఓ జర్నలిస్ట్, అతని తల్లి తమ బంధువుల నుంచి తమకు ప్రాణా హాని ఉందని మీర్పేట్ పోలీసులను ఆశ్రయించినప్పటికీ ఎలాంటి చర్యలు సీఐ శంకర్ కుమార్ నాయక్ తీసుకోలేదు. రెండు రోజుల క్రితం గతంలో పోలీసులకు ప్రాణా హామీ ఉందని ఫిర్యాదు చేసిన జర్నలిస్ట్ , అతని కుటుంబ సభ్యులపై కత్తి కర్రలతో ఇంట్లోకి ప్రవేశించి ఆరుగురు వ్యక్తులు దాడి చేసారు.

ఇంట్లోకి ప్రవేశించి దాడి చేసిన వ్యక్తులపై కాకుండా తీవ్రంగా గాయపడిన జర్నలిస్ట్ శివ, అతని తండ్రిపై ఎలాంటి ఎంక్వయిరీ చేయకుండా మీర్పేట్ సిఐ శంకర్ కుమార్ కేసు నమోదు చేసాడు. గతంలో కూడా మీర్పేట్ సిఐ శంకర్ కుమార్ నాయక్, ఎస్ఐలు పెద్ద మొత్తంలో డబ్బులు మరియు మద్యం బాటిల్లు బాధితుల వద్ద వసూలు చేస్తున్నారని వరుస ఆరోపణ వెల్లువెత్తాయి.

## అంబెద్కర్ జయంతి బీజేపీ నేతల నివాళులు

హైదరాబాద్ ఏప్రిల్ 14:

అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని లాలాపేట లోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి , బిజెపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ వర్కర్లను శాలువాలతో సత్కరించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవహేళన చేసే విధంగా ప్రవర్తిస్తుందని, పేరుకు మాత్రమే రాజ్యాంగాన్ని చేతిలో ధరిస్తారని మండిపడ్డారు. కాంగ్రెస్ఏతర పార్టీల అధికారంలో అంబేద్కర్ కు భారతరత్న వరించిందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వంలో అంబేద్కర్ ను గౌరవించే విధంగా ఆయన చదివిన తిరిగిన ప్రదేశాలను పంచ తీర్థలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలను రిజర్వేషన్లు కల్పించిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాంటి మహనీయుని ఆశయాలు కొనసాగే విధంగా రాష్ట్ర ప్రజలు ముందుకు వెళ్లాలని కోరారు.

# అన్ని వర్గాల ప్రజల కృషితోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం: జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

## ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం? రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల ఏప్రిల్ 14, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా "ఒతీతీతిలవ ఒశ్రీతిలవ" కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్శ్రీ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ? ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని




పెంపొందించడం "ఒతీతీతిలవ ఒశ్రీతిలవ" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి అంశాలేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనలు కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ శ్రీ సత్య ప్రసాద్ గారు మాట్లాడుతూ? రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ చేపడుతున్న "ఒతీతీతిలవ ఒశ్రీతిలవ" కార్యక్రమం ప్రశంసనీయమని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా, నియమ నిబంధనలు పాటిస్తూ ప్రయాణిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. రోడ్డు భద్రత ఒక్క పోలీస్ శాఖ బాధ్యత కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. "వేగం ప్రాణం తీస్తుంది" అనే విషయాన్ని గుర్తుంచుకుని అధిక వేగంతో ప్రయాణించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించాలని కోరారు.

# ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,

## నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

జగిత్యాల ఏప్రిల్ 14,

ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకంగా మారిన నేపథ్యంలో, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన 150 సీసీ కెమెరాలను ఈరోజు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ? "ప్రజల రక్షణకు, నేరాల అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు. ప్రతి వీధి, ప్రతి మూలలో కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నిందితులను పట్టుకోవడం చాలా వేగంగా జరుగుతోంది. సీసీ కెమెరాలు లేకపోతే కేసుల ఛేదనలో ఆలస్యం జరిగేది, కానీ ఇప్పుడు వాటి సహాయంతో విచారణ వేగవంతమైంది" అని తెలిపారు. దొంగతనాలు, చోరీలు, గొడవలు, రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో నిందితుల కదలికలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అవడంతో పోలీసులు తక్షణమే స్పందించి అరెస్టులు చేయగలిగిన అనేక ఉదాహరణలు ఉన్నాయని వివరించారు.

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ? "సీసీ కెమెరాలు పోలీసుల మూడో నేత్రం లాంటివి. ఇవి నేరాలు జరగకుండా ముందుగానే హెచ్చరికగా పనిచేస్తాయి. కెమెరాలు ఉన్నాయన్న భయం నేరస్థుల్లో ఉంటుంది" అని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లకు, వ్యాపార సంస్థలకు, అపార్ట్‌మెంట్లకు సీసీ కెమెరాలు



ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా ప్రధాన రహదారులు, క్రాస్ రోడ్లు, బిజీ సెంటర్లు, మార్కెట్ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవసరమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా వ్యక్తిగత భద్రతతో పాటు సమాజ భద్రత కూడా బలోపేతం అవుతుందని తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక కళాశాలలు, పాఠశాల యాజమాన్యాలు, వ్యాపారవేత్తలు మరియు ఇతర సంస్థల ప్రతినిధులను జిల్లా ఎస్పీ గారు అభినందించారు. ప్రజల సహకారం లేకుండా ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం కావడం కష్టమని, ఇదే స్ఫూర్తితో ఇతర ప్రాంతాల ప్రజలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ రఘు చందర్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు కరుణాకర్, ఎస్.ఐలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా విస్తృత అవగాహన సదస్సులు : జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి బ్యూరో ఏప్రిల్ 14,

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా సోమవారం విద్యానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రతి వారం వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు నిర్వహించడంతో పాటు డీ-అడిక్షన్, కౌన్సిలింగ్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా భాగస్వాములుగా చేసుకుంటూ అవగాహన కల్పిస్తున్నామన్నారు . రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి రోజు అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరిలో బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరమని అన్నారు. ఈ గ్రామసభల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించడం, రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవడం వంటి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అలాగే ప్రమాదాల సమయంలో అంబులెన్స్ సేవలు సమయానికి అందుబాటులో ఉన్నాయా, సమీప ఆసుపత్రులకు కనెక్టివిటీ



ఎలా ఉందనే అంశాలను కూడా ఈ గ్రామసభల ద్వారా సమీక్షిస్తున్నామని వివరించారు. పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా వారు తమ తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను తెలియజేసేలా చేయాలని సూచించారు. ఇది ఏ ఒక్క శాఖకు సంబంధించిన విషయం కాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రమాద రహిత జిల్లాను సాధించగలమని అన్నారు. కొన్ని జిల్లాలో అమలు చేస్తున్న "నో హెల్మెట్ ? నో ఎంట్రీ" వంటి వినూత్న చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, అలాంటి ఆలోచనలను మన జిల్లాలో కూడా అనుసరించాలని సూచించారు. అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని , వీటిపై విస్తృతంగా అవగాహన కల్పించి ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు. అన్ని శాఖలు సమన్వయంతో ఈ రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గ్రామస్థులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ సర్పంచ్ భూక్య శాంతి శ్రీ, ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి, తహసిల్దార్ నాగరాజు, పంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు, రవాణా, పోలీస్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ చెరువులను పరిశీలించిన మంత్రి పొన్నం

హుస్నాబాద్ ఏప్రిల్ 14,

హుస్నాబాద్ పట్టణంలో కొత్త చెరువు , ఎల్లమ్మ చెరువు,పల్లె చెరువు అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం నాడు పరిశీలించారు. పల్లె చెరువు కట్ట సుందరీకరణ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. హుస్నాబాద్ పట్టణ డ్రైన్ వాటర్ కొత్త చెరువు లో కలవకుండా నేరుగా ప్రత్యేక ఫీడర్ కి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

మంత్రి మాట్లాడుతూ కొత్త చెరువు అభివృద్ధి పై పలు సూచనలు చేయడం జరిగింది. అనంతరం ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు పరిశీలించాను. కట్ట సుందరీకరణ డెవలప్మెంట్ జరుగుతున్న పనులపై ఆరా తీసి పనుల్లో నాణ్యత ఉండాలని ఆదేశించానునని అన్నారు.

చెరువులో నిర్మితమవుతున్న గ్లాస్ బ్రిడ్జి పనులు పరిశీలించి కట్టపై గ్రీనరీ లాన్, కట్టపైన ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. గుట్టపైన ఉన్న గుట్టపై వ్యూ పాయింట్ ఏర్పాటు చేయాలని సూచించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయ పరిసరాల్లో భక్తుల సదుపాయాల కోసం నిర్మిస్తున్న నూతన షెడ్డులను పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో నూతనంగా నిర్మితమవుతున్న పోచమ్మ ఆలయాన్ని పరిశీలించారు. హుస్నాబాద్ 8,9 వ వార్డు కి సంబంధించి శ్మశాన వాటిక కు స్థల పరిశీలన చేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారుజ మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ,మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్ ,ఇతర ముఖ్య నేతలు, అధికారులున్నారు.

# కలెక్టరేట్లో అధికారులపై కారం చల్లిన వృద్ధురాలు

ఎన్టీఆర్ జిల్లా ఏప్రిల్ 14,

నందిగామ మండలం అనాసాగరం గ్రామంకు చెందిన తులసి అనే వృద్ధురాలు ఈరోజు విజయవాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ సమావేశంలో ఆందోళనకు దిగింది. తన కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమిని నేషనల్ హైవే విస్తరణలో తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు సరైన పరిహారం చెల్లించలేదని ఆమె ఆరోపించింది. ఈ నేపథ్యంలో, పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా స్పందన లేకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన తులసి, సమావేశం జరుగుతున్న సమయంలో అకస్మాత్తుగా అధికారులపై కారం చల్లి నిరసన వ్యక్తం చేసింది. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సిబ్బంది వెంటనే స్పందించి వృద్ధురాలిని అదుపులోకి తీసుకుని బయటకు పంపించారు. ఈ ఘటనలో ఎవరికి పెద్దగా గాయాలు కాలేదని సమాచారం. వృద్ధురాలు మాట్లాడుతూ, "మూడేళ్లుగా తిరుగుతున్నా న్యాయం జరగడం లేదు. మా పొలం తీసుకుని డబ్బులు ఇవ్వలేదు" అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై అధికారులు స్పందిస్తూ, విషయం పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అంబేత్కర్ ని ఆదర్శంగా తీసుకొని యువత అభివృద్ధి చెందాలి

## మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు

కాప్రా, భారతశక్తి: కాప్రా సర్కిల్లో ని సాయి నగర్,పద్మ శాలి టౌన్ షిప్ ల్లో అంబేద్కర్ పుట్టినరోజు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు విచ్చేసి పాల్గొన్నారు.



ఈ సందర్భంగా కొత్త రామారావు మాట్లాడుతూ నేటి యువత అంబేత్కర్ ని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. భారత రాజ్యాంగం నిర్మాత బాబాసాహెబ్ అంబేత్కర్ సేవలు చిరస్మరణీయం అని రామారావు కొనియాడారు. ఇప్పుడు బి.సి,ఎస్.సి,ఎస్.టి రిజర్వేషన్లు పొందుతున్నామంటే అంబేత్కర్ పుణ్యవే అని రామారావు వివరించారు. దళిత, బీద,బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన ఆశా జ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత అంబేత్కర్ భారతీయ ప్రజలకు చేసిన సేవలు బావితరనికి తెలియజేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరి బాధ్యత గా గుర్తుంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సంఘం మేడ్చల్ జిల్లా కోశాధికారి బర్ల భిక్షపతి ముదిరాజ్ కోరారు.

ఈకార్యక్రమంలో నవీన్ గౌడ్ భిక్షపతి ముదిరాజ్ అంబేత్కర్ సంఘం అధ్యక్షుడు జోగరావు,సాయి నగర్ కాలనీ అధ్యక్షుడు రాజు,గజేందర్,శ్రీదేవి పలువురు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు

బద్వేలు ఏప్రిల్ 14,

బద్వేలు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఆదివారం రాత్రి వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఊరిబిండి మహేష్ రెడ్డి, పరిటాల వెంకట సుబ్బయ్య (ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్), దేవిరెడ్డి తులసి రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బద్వేలు నియోజకవర్గం నాయకులు డాక్టర్ రాజశేఖర్ రాంబాబు పాలకొలను రాజశేఖర్ రెడ్డి జహంగీర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

======================

# నీరే సహజ సంపద: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## జల సంరక్షణలో భాగంగా బద్వేలు మండలం చింతల చెరువుకు సాగునీరు అందించే పనులకు శ్రీకారం

కడప, ఏప్రిల్ 14(భారత శక్తి ) : ప్రాణ కోటికి జీవనాధారం అయిన జల సంపదనకు సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రైతులకు సూచించారు.

బద్వేలు నియోజకవర్గపరిధిలోనిచింతల చెరువు వద్ద ఏర్పాటు చేసిన "జలధార– నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జలమే సంపద దాన్ని ఎంత పొదుపుగా వినియోగించుకుంటే అంత సంపదను సృష్టించవచ్చున్నారు. నీరు మనందరికీ సర్వస్వమని, నీటిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామన్నారు. 'రాష్ట్ర వ్యాప్తంగా నీటి భద్రత కోసమే పనిచేస్తున్నాన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం "నీటి భద్రత–సాగు నీటి సంఘాల బాధ్యత" అనే పేరుతో ఏప్రిల్ 6 నుండి జులై 14, 2026 వరకు (100 రోజులపాటు) రాష్ట్రవ్యాప్తంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమం 4 దశలలో జరుగుతుంది. జిల్లా స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించాలని.. నీటి వినియోగదారుల సంఘాలు, గ్రామపంచాయతీలు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం ఉండాలన్నారు.



జలాధార కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొట్టమొదటి కార్యక్రమంగా చెన్నంపల్లె చెరువు నుండి బయనపల్లెకు రెండు మీటర్ల మేర స్లూఈజ్ కాలువనా కాలువ ద్వారా నీటిని అనుసంధానం చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. బయనపల్లె చెరువు నుండి.. ఈ ప్రక్రియ ద్వారా చెన్నంపల్లి చెరువు నుండి బయనపల్లి చెరువుకు ఒక పది రోజుల్లో నీటిని చేరవేసే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

రాయలసీమ ప్రాంతాల్లో సారవంతమైన ఉన్నాయని ఉద్యాన పంటల దిగుబడులతో మార్కెట్లో కనీసం రెండు లక్షల నుంచి 5 నుంచి 6 లక్షల రూపాయల ఆదాయం వస్తుందన్నారు. రైతులకుంటాయంతో పాటు రైతుకు స్థిరత్వాన్ని అందించేవి ఉద్యాన పంటలే అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ విధానం ద్వారా ఉద్యాన పంటల సాగుతో అత్యంత లాభదాయకంగా రైతులు దిగుబడులు సాధించవచ్చు అన్నారు. ఒకవైపు నీటిని పొదుపుగా వాడుకుంటూనే, మరో వైపు భూగర్భ జలాలను భవిష్య తరాలకు భద్రంగా

రైతు ఆలోచనలో మార్పు వస్తేనే లాభాల బాటలో నడవగలడన్నారు. రైతులకు వెన్నుదన్నుగా ఉంటూ ఆదాయంలో స్థిరత్వాన్ని అందించేవి ఉద్యాన పంటలే అని ఉద్యన పంటల సాగువైపు మక్కువ చూపాలని జిల్లా కలెక్టర్ రైతులకు సలహాలు ఇచ్చారు.

సీజన్లకు అనుగుణంగా, కాలానికి అనుగుణంగా పంటలను మార్పు చేసుకోవాలన్నారు. చెరువులు గ్రామాల సహజ సంపద అని చెరువులలో నీరు గ్రామంలో ప్రతి ఒక్కరి స్థిరఆస్తి అన్నారు. ప్రతి గ్రామంలోను రైతులు, వారి జలఆధారం, వారి పంటల సాగు, నీటి వినియోగంపై దృష్టి సారించాలన్నారు.

రానున్న ఖరీఫ్ సీజనుకు పంటల సాగుకు సన్నద్ధం అవ్వడంలో భాగంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో ఇంకా 80 రోజుల సమయం ఉందని, ఈ లోపు అన్నిరకాల సదుపాయాలను కల్పించుకునేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది రైతులకు సహాయ సహకారాలు అందించడం జరుగుతోందన్నారు.

ఉద్యాన పంటలకు అత్యంత అనుకూలమైన నేలలు రాయలసీమ ప్రాంతంలో ఉన్నాయన్నారు. బంగారం లాంటి ఈ నెలల్లో బంగారం లాంటి పంటలు పండించే అవకాశాలు సమృద్ధిగా ఉన్నాయన్నారు.


రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో జలాధార కార్యక్రమం ద్వారా మన పరిసరల్లోని మన చెరువులకు జలకళను సంతరించుకునే అవకాశాలను మనవే సమకూర్చుకోవలన్నారు. కాబట్టి వ్యవసాయ సాగులో ప్రధాన పంటగా అధిక నీటిని ఖర్చు చేసే వరికి బదులు అతితక్కువ నీటి ఖర్చుతో ఉద్యాన పంటల సాగును విస్తరింపజేయాలని కోరారు. సూక్ష్మ నీటి సాగు విధానాలను అవలంభిస్తూ బంగారు దిగుబడులను అందించే ఉద్యాన పంటలు పండించేందుకు రైతులు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ రైతులకు సలహాలిచ్చారు.

ఈ 80 రోజుల్లో స్థానిక చెరువులు, స్లుయిజ్ కాలువలు, పిల్ల కాలువలు, పంట కాలువలను పటిష్టం చేసుకుని చెరువులను జలాధార కార్యాక్రయం ద్వారా జల పుష్టికరం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్, డ్వామా, డీఆర్డీఏ పిడీలు అదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి, గ్రౌండ్ వాటర్ డిడి మురళీధర్, ఏపీసీఎన్ఎఫ్ డిపిఎం ప్రవీణ్ కుమార్, స్థానిక నాయకులు రితేష్ రెడ్డి, సాగునీటి సంఘాల సభ్యులు, ఇరిగేషన్ అధికారులు, మరియు పెద్ద సంఖ్యలో రైతులు, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జలధార అవగాహన కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, ఏప్రిల్ 14 : జలమే సంపద, జలమే జీవనాధారం అన్న సత్యాన్ని ప్రజలు గుర్తెరిగేలా నేడు (15వ తేది ) జలధార అవగాహన కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో విధిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.



బద్వేలు నియోజకవర్గ పర్యటనలో భాగంగా సోమవారం రాత్రి బద్వేలు ఆర్డీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి 'జలధార.. నీటి భద్రత–సాగు నీటి సంఘాల బాధ్యత' అమలు ప్రణాళికపై ఈ నెల న్15న అవగాహన కల్పించే కార్యక్రమంపై సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో నీటి భద్రత అందరి బాధ్యతగా భవించాలన్నారు. నీటి భద్రత మన అందరి సమిష్టి బాధ్యత అని, ఈ విషయంలో జిల్లాలోని సాగు నీటి సంఘాల బాధ్యత అత్యంత కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. నీరు మనందరికీ సర్వస్వమని, నీటిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టడం జరుగుతోందన్నారు.

జలధార కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 15న ప్రతి గ్రామంలో జల చిత్రపటం ఆవిష్కరణ చేసి గ్రామంలో ప్రతీ ఒక్కరినీ భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జలాధార కార్యక్రంలో నీటి వనరుకు సంబంధించి చర్చ జరగాలన్నారు. భూగర్భజల శాఖ వారు అందించే.. ఒక వాటర్ ఆడిట్ రిపోర్టు ఆధారంగా ప్రతి గ్రామంలో, గ్రామ సచివాలయంలో విలేజ్ టెక్నీకల్ అసిస్టెంట్ సహాయంతో.. జల వనరులకు సంబంధించి జల చిత్ర పటాన్ని తయారు చేయాలన్నారు. 15వ తేదీన ఉదయం 10 గంటలకు జలాధార కార్యక్రమ ఉద్దేశ్యాన్ని చిత్రీకరించాలన్నారు. ఆ గ్రామంలో ప్రధాన నీటి వనరు, చెరువులు, కాలువల అనుసంధానం ఉందా, ఫీడ్ ఛానెల్స్ వున్నాయా ? అనే అన్ని అంశాలకు సంబంధించి రాంగోలి చిత్రంగా ఏర్పాటు చేసి గ్రామస్తులను ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. నీటి భద్రతా కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాల లాంటి భాగస్వాములతో ఈ తరహా కార్యక్రమాలను మరింత ప్రధాన్యతతో పటిష్టంగా చేపట్టాలన్నారు. అందులో భాగంగా నీటి వనరులను గుర్తించడం నీటి భద్రత, సాగునీటి పొదుపు, కొత్త ఆయకట్టు మదుపు, వాగులు, చెరువుల అనుసంధానం, సూక్ష్మ సేద్యం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సాగునీటి సంఘాలను పటిష్టం చేసే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీఓ కార్యాలయం నుండి ఆర్డీవో చంద్రమోహన్, డ్వామా, డీఆర్డీఏ, భూగర్భ జల, మైనర్ ఇరిగేషన్ సంబందిత అధికారులు హాజరవ్వగా మండలాల నుండి డ్వామా సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీడు భూమి రైతుల పాలిట ఆశాజ్యోతి.. "హాఫ్ మూన్ నమూనా"

కడప జిల్లా, ఏప్రిల్ 14(భారత శక్తి ) : పోరుమామిళ్ల డివిజన్ ాఖాఖచీ మండలం వరికుంట్ల పంచాయతీ నాయనపల్లి గ్రామంలో కాశీనారాయణ అనే రైతు పొలంలో హాఫ్ మూన్ మోడల్ పైన జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగినది.




అనంతపురంలో చీఫ్ టెక్నికల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ (జుxూ) లక్ష్మణ్ నాయక్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన కేడర్లు, కడప జిల్లాలోని ప్రతి డివిజన్లో హాఫ్ మూన్ మోడల్ను అమలు చేయాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది.

అర్థ చంద్రాకారంలో ఉండే ఈ హాఫ్ మూన్ మోడల్ను ముఖ్యంగా వర్షాధార భూములు, వాలుగా ఉన్న భూములు మరియు బీడు భూములలో అమలు చేయవచ్చని తెలిపారు. వాలుగా ఉన్న భూములలో వర్షపు నీరు బయటకు వెళ్లిపోవడం వల్ల సారవంతమైన మట్టి నష్టం జరుగుతుంది. ఈ హాఫ్ మూన్ మోడల్ ద్వారా వర్షపు నీటిని పొలంలోనే నిల్వ చేయడంతో పాటు సారవంతమైన మట్టిని కూడా సంరక్షించవచ్చని వివరించారు.

ఈ విధానం ద్వారా భూమిలో తేమ నిలిచి పంటలు సాగు చేయడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని, అలాగే భూమిలో ఉష్ణోగ్రత తగ్గింపుకు కూడా ఇది సహాయపడుతుందని తెలిపారు. దీని ద్వారా ఇప్పటివరకు బీడు భూములుగా ఉన్న భూములను తిరిగి సాగులోకి తీసుకురావడం సాధ్యమవుతుందని చెప్పారు.

అలాగే ఈ హాఫ్ మూన్ మోడల్లో పత్తి, కంది, ఆముదం, సజ్జ, అనప వంటి పంటలను విత్తన గుళికలు తయారు చేసుకుని విత్తడం ద్వారా తక్కువ నీటితో ఎక్కువ కాలం పాటు పంటలను సాగు చేసి మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. అలాగే డివిజన్ చీఖీూ నరసింహారెడ్డి సార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ముఖ్య ఉదేశం గురించి మండలంలో అమలు చేస్తున్న మోడల్స్ గురించి అలాగే మంచి ఆరోగ్యం మంచి నేల గురించి తెలియజేసి ప్రకృతి వ్యవసాయంను ప్రోత్సహిస్తూ మాట్లాడటం జరిగినది.

## అగ్నిమాపక వారోత్సవాల గోడప్రతులు ఆవిష్కరణ

### –ఫైర్ సేఫ్టీపై ప్రజల్లో అవగాహన పెంచాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(భారత శక్తి)జిల్లా కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో గోడప్రతులను ఆవిష్కరించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న వారోత్సవాలను సమర్థవంతంగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అగ్నిప్రమాదాల నివారణలో ముందస్తు జాగ్రత్తలు అత్యంత కీలకమని తెలిపారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, పెట్రోల్ బంకులు, షాపింగ్ కాంప్లెక్స్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.ప్రజల్లో ఫైర్ సేఫ్టీపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు, డెమోలు, శిక్షణ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్, అధికారులు శివాజీ తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

మణుగూరు, ఏప్రిల్ 14 (భారతశక్తి): భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న గ్రహీత డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 135వ జయంతి సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో అక్షర మహిళ మండలి సభ్యులతో కలిసి జిల్లా కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ సెంటర్ తో పాటు సింగరేణి పీవీ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ మాట్లాడుతూ, దళిత, బహుజన వర్గాల ఆశాజ్యోతి, న్యాయ కోవిదులు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను సాధించుకోవాలని సూచించారు. సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను ఆయన సమాజానికి అందించిన గొప్ప సేవలను గుర్తుచేశారు. "బోధించు, సమీకరించు, పోరాడు" అనే అంబేద్కర్ సందేశం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోందని పేర్కొంటూ, ఆయన ఆశయాలు సాకారం కావాలంటే ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా మండలి సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్టార్టప్ కడప" సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

కడప, భారతశక్తి ప్రతినిధి,ఏప్రిల్ 14:మంగళవారం మధ్యాహ్నం కడప ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో నిర్మాణంలో ఉన్న పి-4 "స్టార్టప్ కడప" సెంటర్ నిర్మాణ పనుల పురోగతిని



జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. నాణ్యతలో ఎలాంటి రాజీలేకుండా పనులు వేగవంతంగా పూర్తిచేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

# నవభారత నిర్మాతకు... జోహార్లు: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## కలెక్టరేట్ లో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవ వేడుక



కడప, ఏప్రిల్ 14(భారత శక్తి ): నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్. అంబేద్కర్ అని, ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జోహార్లు అర్పించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన ఆయన అపర మేధావి, విద్యావంతులు అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ త్యాగానికి, కృషికి, మొండి పట్టుదలకు, నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, అకుంఠిత దీక్షాదక్షతకు నిదర్శనం అన్నారు. ఆయన మేధా నిరతికి రెండు చేతులు జోడించి హృదయ పూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. మంచి వ్యక్తిత్వం ఉన్న మహనీయల గురించి ఎన్ని రోజులు ప్రశంశించుకున్నా తరగనిది డా.బి.ఆర్.అంబేద్కర్ మహోన్నత వ్యక్తిత్వం అన్నారు. ప్రతి పౌరుడు దేశం పట్ల వారి బాధ్యతలను ఎప్పుడూ కూడా మరువరాదన్నారు. యావత్ ప్రపంచదేశాలు భారత రాజ్యాంగన్ని గౌరవిస్తున్నాయంటే అంబేద్కర్ గారి రాజ్యాంగ రచనా నైపుణ్యం ఎంతటిదో అర్థమవుతోందన్నారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ విలువలతో కూడినదని ఆ రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచానికే స్ఫూర్తి అన్నారు. విద్యతోనే సమాజం ఉన్నత స్థాయికి ఎదుగుతుందని ప్రపంచానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచంలోని దేశాలలో ఎన్నో రకాల ఆర్థిక అసమానతలు, విపత్తులు ఎదురయి సంక్షోభంలో పడ్డా కూడా మన దేశంలో ఆర్థిక స్థిరత్వం ఉంది అంటే మన రాజ్యాంగం లోని విధి విధానాలే అన్నారు. కులమతాలకు అతీతంగా ఆయన నిర్మించిన రాజ్యాంగాన్ని గౌరవ ప్రదంగా అనుసరిస్తున్నామని, అంత గొప్ప స్ఫూర్తి దాతకు ప్రతి ఒక్కరం ఋణపడి ఉన్నామని అన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ చదువు ధనానికి మూలం అయితే ఆ ధనానికి ఇంధనం చదువు అన్నారు. శుభ్రతే మన అభిమతం శుచీ శుభ్రత, చదువు మన జీవితాల మెరుగుదలకు మూలం అని గుర్తు చేశారు. ఆ అభిమాతాలన్నీ మమేకం అయిన మూర్తీభవించిన వ్యక్తి డా. బి.ఆర్. అంబేద్కర్ అని వివరించారు. నవభారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. తన మేధస్సుతో భారత జాతి నిర్మాణానికి మార్గదర్శనం చేసిన మహనీయుడని అన్నారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత మూర్తి అన్నారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి డా.బి.ఆర్. అంబెద్కర్ అని, నవభారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకమైనదన్నారు.

ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ డా. అంబెద్కర్ గారి స్ఫూర్తితో నడుస్తున్న రాజ్యాంగ వ్యవస్థలో ప్రస్తుతం మన దేశం ప్రపంచ ఏకానమీలో 5వ స్థానంలో ఉన్నందుకు గర్వాంగా వుందన్నారు. ప్రస్తుత రోజుల్లో విద్య అనేది ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉందని విద్యను సద్వినియోగం చేసుకుని, వివేకం పెంచుకుంటే ప్రతి విద్యార్థి భవిష్యత్తులో మరో అంబెద్కర్ గా ఎదగగలరన్నారు. జిల్లాలో పునరుద్దరణలో ఉన్న అంబేద్కర్ భవన్ త్వరలో నిర్వహణలోకి తీసుకురానున్నామన్నారు. అలాగే ఎస్సి కార్పొరేషన్ పరిధిలోని దళిత భూముల సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తున్నామన్నారు.

డిప్యూటీ కలెక్టర్లు కిరణ్ కుమార్, రాకేష్ చంద్రం మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణకు భారతీయ పౌరుడిగా కృషి చేయడం మన బాధ్యత అని వారు గుర్తు చేశారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతిని కాంక్షించి 26 నవంబర్ 1949న జాతికి/దేశానికి అంకితం చేసి ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవడం జరిగిందన్న విషయాన్ని మనం



స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వివిధ హోదాల్లో ఎన్నో సేవలు అందించిన ఆయన సేవలు యావత్ ప్రపంచానికి స్ఫూర్తి దాయకం అని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. చదువు అనేది ప్రగతికి ప్రధాన మెట్టు అన్ని వర్గాల వారికీ అవసరమైన అవసరాలను, హక్కులను పొందుపరిచిన రచించిన రాజ్యాంగ గ్రంథం భవిస్యతరాలకు కూడా మార్గదర్శం అని గుర్తు చేశారు. వ్యవస్థను నిర్మించడం ఒక ఎత్తయితే ఆ వ్యవస్థను నడిపించడం అంతే ముఖ్యం అన్నారు.

కార్యక్రమానికి ముందుగా.. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అంతకుముందు భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ ప్రాంగణంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు, రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్ తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, కడప ఆర్డీవో మురళి, జెడ్పి చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎస్డీసి వెంకటపతి, డిఆర్డీఏ, కేఎంసి కమిషనర్ రాకేష్ చంద్రం, మెప్మా పిడీలు రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, తదితర జిల్లా అధికారులతో పాటు పలువురు ప్రజా, కుల సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, కలెక్టర్ లోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద నక్కల పేట గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

జగిత్యాల, ఏప్రిల్ 14 (భారత శక్తి ప్రతినిధి):

ధర్మపురి మండలం పెద్ద నక్కల పేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నల్ల మల్లవ్వ మరియు అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువతకు అంబేద్కర్ బోధనలు ఎంతో ఉపయోగపడతాయని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో



ఉప సర్పంచ్ భాదనేని వెంకటేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెందోలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మొగిలి శేఖర్, పంచాయతీ కార్యదర్శి మురళీమోహన్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మరియు అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా అందరి బంధువు జయంతి వేడుకలు

## విశ్వ మేధావి విగ్రహానికి పూల మాలలు వేసేందుకు తరలి వచ్చిన బంధువులు

మణుగూరు, ఏప్రిల్ 14 (భారతశక్తి): దేశ ప్రజల కోసం నిరంతరం అధ్యయనం చేస్తూ తన మేధాశక్తిని దేశం కోసం ధారపోసిన డాక్టర్ బీమ్ రావు అంబేద్కర్, అందరి బంధువు 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసేందుకు అన్ని రాజకీయ పార్టీల నేతలు, ఎస్సి బిసి, గిరిజన, సేవాలాల్ సంఘాలు, మైనారిటీల నేతలు, సచిన్ వాకర్స్, మహిళ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, రక్షణశాఖ, న్యాయవాదులు పెద్ద ఎత్తున క్యూ కట్టారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న గ్రహీత, ప్రపంచ మేధావికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం చుట్టూ మానవహారం నిర్వహించి, ప్రమాదాల నివారణ గురించి అరైవ్-అలైవ్ ప్రోగ్రాం ద్వారా మణుగూరు డిఎస్పీ వివరించి ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్ సెంటర్ నుండి మొదలు సురక్ష బస్టాండ్ వరకు అక్కడి నుండి మరల అంబేద్కర్ సెంటర్ వరకు అన్ని రాజకీయ పార్టీల నేతలు, కుల సంఘాలు, మైనారిటీల నేతలు, సచిన్ వాకర్స్, ఉద్యోగ సంఘాలు, మహిళ సంఘాలు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, రక్షణశాఖ, న్యాయవాదులు డిజే పాటలకు నృత్యాలు చేస్తూ అంబేద్కర్ చిత్రపటాన్ని చేతబూని ఉత్సాహంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ను ప్రపంచ దేశాలు విశ్వమేధావిగా గుర్తించాయన్నారు. అంతటి మేధాసంపత్తి గలవాడు కాబట్టే ప్రపంచంలోనే అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని రాయగలిగాడని అభివర్ణించారు. కులవ్యవస్థ ద్వారా తరతరాలుగా నష్టపోయిన ప్రజలకు రాజ్యాంగ ఫలాలు




అందటంతో వాళ్ల జీవితాలు మెరుగయ్యాయని గుర్తు చేశారు. కానీ కుల వ్యవస్థ మాత్రం నాశనం కాలేదన్నారు. కొత్త కొత్తరూపాల్లో అది నేటికీ బుసలు కొడుతున్న పరిస్థితి మనకళ్ల ముందే కనిపిస్తుందని తెలిపారు. దానికి ప్రధానమైన కారణం మనం అంబేద్కర్ ను కేవలం రాజ్యాంగానికి మాత్రమే పరిమితం చేసి ఆయన జీవిత కాలమంతా ధారపోసి పరిశోధించి రాసిన రచనలను విస్మరించటమేనని తెలియజేశారు. ఆయన కన్న కలలు సాకారం అయ్యేలా ఆయన ఆశయాలకు అనుగుణంగా నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, తహశీల్దార్ నరేష్, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, సిఐ నాగబాబు, ఎమ్ఈఓ స్వర్ణజ్యోతి, బిఆర్ఎస్, బిజెపి, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల ప్రజా ప్రతినిధులు, నేతలు, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు సంఘం, ఉద్యోగ సంఘాలు, న్యాయ వాదులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డిని పూల మొక్కలతో స్వాగతించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 14: తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి మంగళవారం కామారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రలు పూల మెుక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం డీజీపీ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



# భారత దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి డా. బీఆర్ అంబేద్కర్

-చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం

-డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ ఖ్యాతి పొందారు.

-జిల్లా కలెక్టర్ - తేజస్ నంద్ లాల్ పవార్-జిల్లా ఎస్పీ- నరసింహ

సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 14:

భారతదేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బడుగు,బలహీన వర్గాల వారికి రాజ్యాంగాన్ని నిర్మించి మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్ అని చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని నిరూపించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు రుణపడి ఉంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఖమ్మం క్రాస్ రోడ్ కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభా వేదికపై ఏర్పాటు చేసిన డా, బీఆర్ అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్, అడిషనల్ ఎస్పీ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఈ ఉత్సవాలు ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ విద్యాభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, అలాంటి వివక్షతను తొలగించాలన్న ఆలోచనతో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు సాధించాలన్న ధ్యేయంతో రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ కు మనము ఋణపడి ఉంటామని ఉద్బోధించారు. ప్రపంచంలో ఉన్న గొప్ప చదువులు చదువుకొని న్యాయ, ఆర్థిక, సామాజిక, సాంఘిక వంటి అనేక శాస్త్రలు చదివారని, లండన్ లో ఎకనామిక్స్ చదివి ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి సరైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కల్పించారని, అంతేకాకుండా అందరికి సమానంగా మానవహక్కులు కల్పించారని అన్నారు. సామాజిక, ఆర్థిక సమానత్వం రావడానికి మనమందరం ఇంకా కృషి చేయాలని, హక్కుల కోసం అందరూ బాధ్యత వహించాలని, విద్య ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన, బడుగు, బలహీన, వెనుకబడిన, మైనార్టీల వర్గాల కోసం తెలంగాణ ప్రభుత్వం సూర్యాపేట జిల్లాలో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టిందని, తొండ, చిలుకూరు, గడ్డిపల్లి లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం ఒక్కొక్క స్కూల్ కు రూ. 200 కోట్ల ఖర్చు చేస్తుందని వివరించారు. అదే విధంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు అత్యాధునిక సదుపాయాలతో వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ కె నరసింహ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, గొప్ప మహనీయుడు, అని కొనియాడారు. బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలతో పాటు స్త్రీలకు కూడ అనేక హక్కులు కల్పించారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ఈ స్థానంలో ఉన్నానని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని మహిళా రిజర్వేషన్లు, మహిళలు చదువుకోవడానికి కూడా అనేక అవకాశం కల్పించారన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాచరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్, ఎస్పీ బహుమతులు అందజేశారు. తదుపరి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యక్రమంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అరైవ్ - అలైవ్ రోడ్డు భద్రత గురించి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా రవాణా అధికారి రోడ్డు భద్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి తదుపరి ఫ్లెక్సీలు,చార్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్డీవో జయప్రకాశ్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి కొల్లి లత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, జిల్లా అధికారులు, సూర్యాపేట తాసిల్దార్ కృష్ణయ్య, డిసిసి జిల్లా ప్రెసిడెంట్ గుడిపూడి నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, నాయకులు బొల్లెద్దు వీరయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ములకలపల్లి రాములు, డాక్టర్ రామ్మూర్తి, పల్లెటి లక్ష్మణ్, టిఎన్జీవోస్ సెక్రటరీ దున్న శ్యామ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, వివిధ సంఘాల నాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించిన బి ఆర్ఎస్ నాయకులు

జగిత్యాల, ఏప్రిల్ 14( భారతశక్తి ప్రతినిధి ):

ధర్మపురి మండల కేంద్రంలో కమలాపూర్ చౌరస్తా లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి 135 వ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ సంఘీ సత్యమ్మ, సంఘీ శేఖర్, నక్క రాజేందర్, కార్తీక్,శ్రీకాంత్, జగన్,అరవింద్, అనంతుల లక్ష్మణ్, మొులుగూరి రాజన్న,ప్రశాంత్ తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# సిఐటీయు నేతలపై జనసేన ఎమ్మెల్యే వంశీ ప్రతాపం

విశాఖపట్నం)ఏప్రిల్ 14:

సిఐటియు నేతలపై జనసేన ఎమ్మెల్యే వంశీ ప్రతాపం చూపించారు. నైట్ ఫుడ్ కోర్ట్ తెరిపించమని ఎమ్మెల్యేకు సిఐటియు నేతలు వినతిపత్రం సమర్పించారు.

వినతి పత్రాన్ని కమ్యూనిస్టు నేతలపై ఎమ్మెల్యే వంశీ కృష్ణ విసిరి కొట్టారు. నైట్ ఫుడ్ కోర్టు తెరిపించాలని గత కొన్ని రోజులుగా నైట్ ఫుడ్ కోర్ట్ బాధితులు రిలే నిరాహార దీక్షల చేస్తున్నారు.

# అనాథ ఆశ్రమంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మణుగూరు, ఏప్రిల్ 14 (భారతశక్తి): భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న గ్రహీత డాక్టర్ బీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సి టైపు సమీపంలో గల అనాధ ఆశ్రమంలో జికె ఫుడ్ డెలివరీ డైరెక్టర్ గద్దల నవీన్ ఘనంగా నిర్వహించారు. మంగళవారం నవీన్ అనాథ ఆశ్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చిన్నారులతో కేక్ కట్ చేయించి బాలబాలికలకు కేక్ తో పాటు స్వీట్స్ అందించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా సమాజంలో ఉన్న అన్ని అసమానతలను తొలగించి, భారతరాజ్యాంగాన్ని కాపాడుకుంటూ, సమానత్వాన్ని నెలకొల్పేందుకు ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లెనిన్, కోటేశ్వరరావు ఆశ్రమం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం లోని కర్షక్ డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిభిరంను ప్రారంభించి సర్టిఫికెట్‌లు, హెల్మట్ లను అందజేసిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 14: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్బంగా మంగళవారం జిల్లా కేంద్రం లోని కర్షక్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిభిరంను ప్రారంభించి సర్టిఫికెట్ లు, హెల్మట్ లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అందించారు.

# న్యాయవ్యవస్థ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం హర్షనీయం:

## సుధాకర్ పివిసి ఎండి మీలా మహదేవ్

సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 14:

న్యాయవ్యవస్థ గురించి ప్రజలకు అవగాహన ఏర్పరచడం తో పాటు అందులో ఉన్న లోటుపాట్లను కూడా కూలంకుశంగా వివరించడం హర్షనీయమని సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్,ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో ప్రముఖ రచయిత వై వై రెడ్డి యానాల (యానాల యాదగిరి రెడ్డి) రచించిన తొమ్మిదవ రచన న్యాయం- చట్టం- తీర్పులు - అమలు తీరు అన్న పుస్తకాన్ని ఆవిష్కరించి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. చాలా సాధారణమైన భాషలో, అందరికీ అర్ధమయ్యే విధంగా రచయిత తన రచనా నైపుణ్యంతో ప్రస్తుత న్యాయవ్యవస్థలో జరుగుతున్న తీరు తెన్నులను కళ్ళకు కట్టినట్టుగా వివరించారని ప్రశంసించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ పుస్తకాల చదవడం తగ్గిపోతున్న నేటి రోజుల్లో కూడా వ్యయ ప్రయాసలు తట్టుకొని తొమ్మిదవ పుస్తకం ప్రచురింపజేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రతివారు పుస్తక పఠన అలవాటును పెంపొందించుకోవాలని అభిలాషించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ సాహితీ వేత్త, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ యానాల యాదగిరి రెడ్డి అన్ని రచనల మాదిరిగానే న్యాయం -చట్టం -తీర్పులు -అమలు తీరు పుస్తకం కూడా మరింత ప్రజాదరణ పొందాలని ఆకాంక్షించారు.

ప్రతివారు కూడా ఈ పుస్తకం చదివి న్యాయవ్యవస్థ గురించి క్షుణ్ణంగా తెలుసుకొని చైతన్యవంతులు కావాలని కోరారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసి, సభ నిర్వహణ చేపట్టి,పుస్తక సమీక్ష చేసిన ప్రముఖ పాత్రికేయులు, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు మాట్లాడుతూ న్యాయం -చట్టం- తీర్పులు అమలు- తీరు గురించి సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో సన్మానించగా అనంతరం రచయిత యానాల యాదగిరి రెడ్డిని మిత్రులు, బంధువులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాన్ని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, వివిధ రంగాలలో నిష్ణాతులైన వారు, ఉద్యోగ విరమణ పొందిన వారు, గ్రంథాలయ అధికారులు, వివిధ పోటీ పరీక్షల సంసిద్ధత కోసం గ్రంథాలయానికి వచ్చిన యువతీ యువకులు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.




# సామాజిక న్యాయానికి అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయం :

## మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 14:



భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను మంత్రి స్మరించుకున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి అమలు చేస్తోందని, సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్యా,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ఆవరణలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు



కామారెడ్డి (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 14: జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై జిల్లా కలెక్టర్ సమగ్రంగా వివరిస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మౌలిక హక్కులు, దిశానిర్దేశక సూత్రాలు (డైరెక్టీవ్ ప్రిన్సిపుల్స్), పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన ఆర్టికల్స్ గురించి సవివరంగా చర్చించారు. అలాగే, డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. అనంతరం ఆయన చూపిన మార్గంలో నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని అందరికీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ, ఎన్ వి గిరి, తహసీల్దార్ హిమబిందు, మున్సిపల్ ఛైర్పర్సన్ ఉమారాణి, వివిధ శాఖల అధికారులు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 14: ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవియఫ్) కామారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా, తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం జిల్లా కేంద్రంలోని కర్షక్ డిగ్రీ కళాశాలలో నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు నిరంతర రక్తదానం ఎంతో అవసరమని, సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం పట్ల అవగాహన పెంచుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన దాతలకు కలెక్టర్ స్వయంగా సర్టిఫికెట్‌లు హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఐవియఫ్ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు.

# నేటి యువత అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకోవాలి

సిద్దిపేట (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 14

సిద్దిపేట జిల్లా నారాయణ రావు పేట మండలం బంజేరుపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ మంత్రి హరీష్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి శుభాకాంక్షలు. అంబేద్కర్ చదువుకున్న చదువుకుని మంచి జీవితాన్ని ఆయన పొందేవారు. కానీ ఆయన అలా ఆలోచించలేదు. నా చదువు నా కోసం కాదు నా దేశం కోసం నా అణగారిన వర్గాల కోసం అని ఆలోచించిన నాయకుడు అంబేద్కర్. దేశ విదేశాల్లో చదువుకొని ప్రపంచాన్ని అర్థం చేసుకొని మన రాజ్యాంగాన్ని అద్భుతంగా రచించారు . ఆయన రచించిన రాజ్యాంగం వల్ల మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నది. అమెరికాలాంటి దేశంలోనే మహిళలకు ఓటు హక్కు రావాలంటే దశాబ్దాల కాలం పట్టింది..కానీ మన దేశానికి స్వతంత్ర్యం వచ్చిన వెంటనే..రాజ్యాంగం ద్వారా ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి బాబాసాహేబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్. ఆయన పెట్టిన బిక్ష వల్లే అందరూ పెద్ద పెద్ద చదువులు, ఎమ్మెల్యేలు ఎంపీలు అవుతున్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ కల సాకారం అయ్యింది. - ఆయన ఎంతో దూర దృష్టితో ఆలోచించి కొత్త రాష్ట్ర ఏర్పాటుకు అసెంబ్లీ తీర్మానం అవసరం లేదని రాశారు. దళితబంధు కేసీఆర్ 10 లక్షలు ఇస్తున్నాడు మేం 12 లక్షలు ఇస్తామన్నారు ఏమైంది ఇవ్వలేదు. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లేకుండా పోయింది. పోయిన సంవత్సరం ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్కు 3300 కోట్లు బడ్జెట్లో పెట్టింద్రు కానీ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. బోధించు సమీకరించి పోరాడు ఇదే అంబేద్కర్ గారు చెప్పిన గొప్ప సిద్ధాంతం . అన్యాయాలు అక్రమాలు చేస్తున్న ప్రభుత్వాలపై పోరాడండి అని ఆయన చెప్పారు. పోరాటమే లేకపోతే తెలంగాణ వచ్చేదా..? ఏ వర్గమైనా ఏ ప్రాంతం అయినా మనకు అన్యాయం జరుగుతుందంటే గొంతు విప్పాలి. కెసిఆర్ ప్రపంచంలోనే అతిపెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నేర్పించారు. ఈ రేవంత్ రెడ్డి వచ్చిండు ఆ విగ్రహానికి తాళం వేసిండు . నేను మొన్న లండన్ పోయినప్పుడు చూసినా అక్కడ అంబేద్కర్ నివసించిన ఇంటిని మ్యూజియం గా మార్చారు దేశ విదేశాల నుండి ఆయన మ్యూజియంలో చూడడానికి వస్తుంటారు. నేటి యువత అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకోవాలి.. పేదరికం అనేది చదవుకోవడానికి అడ్డు రాకూడదని అంబేద్కర్ ని చూసి నేర్చుకోవాలి. అందరికీ సమాన హక్కులు మాటల్లో కాదు.. చేతల్లో ఉంటేనే సమాజం బాగుపడుతుంది. పిల్లలను బాగా చదివించండి.. చదువు ఉంటేనే బాగుపడుతామని అన్నారు.




# గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి నిధుల ప్రవాహం.. ఏడాదిలో 6 రెట్లు జంప్

దిల్లీ: గతేడాదితో పోలిస్తే పసిడి ధర అమాంతం పెరగడంతో దీంట్లో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. పెద్ద మొత్తం పెట్టి భౌతిక బంగారం కొనలేని వారు.. చిన్న మొత్తంతో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెట్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్‌లు) కొనుగోలుకు మొగ్గ చూపుతున్న వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రూ.31,561 కోట్ల విలువైన పెట్టుబడులు తరలివచ్చాయి. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే ఈ మొత్తం ఆరు రెట్లు పెరగడం గమనార్హం. అంతకుముందు త్రైమాసికంలో రూ.23,132 కోట్లతో పోల్చినా గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి 36 శాతం మేర పెట్టుబడులు పెరగడం గమనార్హం.

ఈ ఏడాది జనవరి నెలలో అత్యధికంగా రూ.24,040 కోట్లు గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రాగా.. ఫిబ్రవరిలో రూ.5,255 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మార్చి నెలలో ఈ మొత్తం తగ్గి రూ.2,266 కోట్లు మాత్రమే పెట్టుబడులు వచ్చినట్లు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ (యాంఫీ) డేటా వెల్లడించింది. ఈ ఏడాది ఆరంభంలో బంగారంలో బలమైన వృద్ధి తర్వాత ధరలు నార్మల్ అవడం, కొత్త కేటాయింపుల్లో కొంత తగ్గుదల వంటి కారణాలు మార్చిలో ప్రతిఫలించినట్లు అనలిస్టులు పేర్కొంటున్నారు.

రిస్క్‌ను తట్టుకునే పెట్టుబడి సాధనంగా బంగారానికి పేరుండటం, పోర్ట్‌ఫోలియో రీబ్యాలెన్సింగ్, బంగారం ధరలు అసాధారణంగా పెరగడం వంటి కారణాలతో మిగిలిన నెలలతో పోలిస్తే జనవరిలో పెద్ద మొత్తంలో నిధులు రావడానికి కారణమయ్యాయని మార్నింగ్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియాలో సీనియర్ అనలిస్ట్ నేహల్ మేశ్రమ్ వెల్లడించారు. మార్కెట్ ఒడుదొడుకులు ఉన్నా మార్చిలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి నిధుల ప్రవాహం కొనసాగడం సానుకూలాంశం అన్నారు. గోల్డ్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తుల విలువ మొత్తం గతేడాది రూ.58,888 కోట్లుగా ఉండగా.. ఏడాదిలో మూడు రెట్లు పెరిగి రూ.1.71 లక్షల కోట్లకు పెరిగింది.

# మెటాకు మరో సీఈఓ.. జుకర్‌బర్గ్‌కు పోటీగా వచ్చేదెవరో తెలుసా..?



మెటాకు మరో సీఈఓ రానున్నారు. జుకర్‌బర్గ్‌కు పోటీగా ఈ టెక్ సంస్థ ను నడపనున్నారు. ఇంత సడన్‌గా మెటా ఈ మార్పునకు ఎందుకు సిద్ధమవుతోందని అనిపిస్తోంది కదా. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది.

మెటాకు మార్క్ జుకర్‌బర్గ్ సీఈఓగా ఉన్నారు. శరవేగంగా అన్ని రంగాలకు విస్తరిస్తోన్న కృత్రిమ మేధ విస్తృత వినియోగంపై ఆయన ఆధ్వర్యంలోని సంస్థ ప్రధానంగా దృష్టిసారించింది. సెలబ్రిటీ ఇన్‌స్పైర్‌డ్ చాట్‌బాట్లపై ప్రయోగాలు చేసింది. అయితే ఇప్పుడు రియల్ టైమ్ కమ్యూనికేషన్ కోసం ఫొటోరియలిస్టిక్, 3డీ ఏఐ క్యారక్టర్స్ అభివృద్ధి చేసే పనిలో పడిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందులోభాగంగా జుకర్‌బర్గ్ హావభావాలు, గొంతు, ఆయన ఇచ్చే ప్రకటనలను అనుకరించేలా ఏఐ జుకర్‌బర్గ్‌ను రూపొందించే పనిలో పడిందట. దాంతో పని ప్రదేశంలో ఆయన లేకపోయినా ఉద్యోగులకు ఆ లోటు తెలియకుండా ఉండేందుకే ఈ ఆలోచన చేస్తున్నారని తెలుస్తోంది.

తన ఏఐ వర్షన్‌కు శిక్షణ, టెస్టింగ్ అంతా జుకర్‌బర్గే ఇస్తున్నారట. అందుకోసం వారానికి 5 నుంచి 10 గంటలు కేటాయిస్తున్నారని మీడియా కథనాలు వెల్లడించాయి. ఇదిగాక ఆయన 'సీఈఓ ఏజెంట్' ప్రాజెక్ట్ పైనా పని చేస్తున్నారు. సమాచారాన్ని వేగంగా సేకరించి, తనకు సపోర్ట్‌గా ఉండేందుకు ఈ ప్రాజెక్ట్‌ను తీర్చిదిద్దుతున్నారు.

మెటా ఏఐ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే భారీస్థాయిలో పెట్టుబడులు పెట్టింది. ఓపెన్ ఏఐ, గూగుల్ వంటి పోటీ సంస్థలను దాటుకొని, పర్సనల్ సూపర్‌ఇంటెలిజెన్స్‌ను అందిస్తామని ప్రకటించింది. అలాగే ఓపెన్ సోర్స్ ఏజెంటిక్ సాఫ్ట్‌వేర్, కస్టమ్ బిల్ట్ ఆటోమేషన్ ఏజెంట్స్ వంటి ఏఐ టూల్స్‌ను వాడేలా ఉద్యోగులను మెటా ప్రోత్సహిస్తోంది. ప్రొడక్ట్ మేనేజర్ల ఏఐ నైపుణ్యాలను పరీక్షిస్తోంది. దాంతో ఉద్యోగ కోతలు ఉండొచ్చనే భయం వారిలో నెలకొంది. శిక్షణ, నైపుణ్యాల అభివృద్ధి కోసమే తాము టెస్టింగ్ చేస్తున్నామని, తొలగింపుల కోసం కాదని సంస్థ చెప్తోంది. కానీ.. ఇటీవల రియాల్టీ ల్యాబ్స్, సేల్స్, రిక్రూటింగ్, ఫేస్‌బుక్ విభాగాల నుంచి 700 మందికి పైగా ఉద్యోగులకు మెటా (వీమ్ఖు) ఉద్వాసన పలికినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

# AIకి శిక్షణ ఇస్తే.. గంటకు రూ.14వేలు..




: ఏఐలో సరికొత్త టూల్స్ అందించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలన్నీ పోటీ పడుతున్నాయి. ఆ టూల్స్‌ను ట్రైన్ చేయడం.. ఇప్పుడు సరికొత్త జాబ్ మార్కెట్‌ను సృష్టిస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఈ రంగంలోకి లింక్డిన్ (ాఱఅఎవఎ×అ) అడుగుపెట్టాలనుకుంటోంది. అందులోభాగంగా 'ఏఐ లేబర్ మార్కెట్ ప్లేస్'ను పరీక్షిస్తోంది. దీని వేదికగా నిపుణులు.. ఏఐ టూల్స్‌ను మెరుగుపర్చి డబ్బు సంపాదించుకోవడానికి వీలు కలగనుంది.

ప్రస్తుతం ఈ మార్కెట్ ప్లేస్ అభివృద్ధి ప్రక్రియ ప్రారంభదశలోనే ఉంది. ఇది గనుక వాడుకలోకి వస్తే.. కోడింగ్, ఫైనాన్స్, నర్సింగ్ సహా పలు రంగాలకు చెందిన వృత్తి నిపుణులు ఏఐ చాట్‌బాట్‌లతో కనెక్ట్ అవుతారు. వాటి సమాధానాలు, కచ్చితత్వాన్ని వారు సమీక్షిస్తారు. ఇందుకుగానూ నిపుణులు తమ స్కిల్స్‌ను బట్టి గంటకు రూ.3,300 నుంచి రూ.14,000 సంపాదించే అవకాశం ఉందని లింక్డిన్‌లోని లిస్టింగ్స్ బట్టి తెలుస్తోంది. భాషా నిపుణులకు ఈ వేదిక ఆదాయవనరుగా మారనుంది. ఏఐ సిస్టమ్స్‌లో లోపాలను గుర్తించే రెడ్ టీమ్ టెస్టర్లు గంటకు 40 నుంచి 50 డాలర్లు సంపాదించవచ్చని పేర్కొంది.

ఈ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను సృష్టించే రంగంలో ఇప్పటికే తీవ్ర పోటీ ఉంది. మెర్కర్, సర్జ్ ఏఐ వంటి సంస్థల్లోకి భారీ పెట్టుబడులు వచ్చాయి. ఈ ఏఐ ట్రైనింగ్ ఇండస్ట్రీ ప్రస్తుతం ఫ్రీలాన్స్ కంట్రిబ్యూటర్లపై ఆధారపడుతోంది. డేటా గోప్యత, భద్రతాపరమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో ప్రముఖ సంస్థ మైక్రోసాఫ్ట్ నేతృత్వంలోని లింక్డిన్ ఈ రంగంలోకి ఎంటర్ అవుతోంది.

# చర్చలు విఫలం.. మార్కెట్ ప్రతికూలం

## ఎఫ్ఐఐ విక్రయాలు: రూ.1,244.03 కోట్లు

### డీఐఐ కొనుగోళ్లు: రూ.2,051.92 కోట్లు

అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు విఫలమవడం, హర్మూజ్ దిగ్బంధనానికి ట్రంప్ ఆదేశాలు ఇవ్వడం వంటి కారణాలతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనికి తోడు చమురు ధరలు పెరగడమూ స్టాక్ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది. సెన్సెక్స్ ఒక దశలో 1,600 పాయింట్లు నష్టపోగా, తర్వాత కోలుకొని 700 పాయింట్ల నష్టానికి పరిమితం కావడం ఊరటనిచ్చే విషయం. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 52 పైసలు తగ్గి 93.35 వద్ద ముగిసింది. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు 4.04 శాతం పెరిగి 99.22 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, హాంకాంగ్ నష్టపోగా, షాంఘై సూచీ స్వల్పంగా పెరిగింది. ఐరోపా మార్కెట్లు ప్రతికూలంగా కదలాడాయి.

బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.2.1 లక్షల కోట్లు తగ్గి, రూ.449.13 లక్షల కోట్ల (4.81 లక్షల కోట్ల డాలర్ల)కు పరిమితమైంది.

సెన్సెక్స్ ఉదయం 75,937.16 పాయింట్ల వద్ద ప్రతికూలంగా ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడిన సూచీ ఇంట్రాడేలో 77,063.41 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని, 75,868.32 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 702.68 పాయింట్ల నష్టంతో 76,847.57 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సైతం 207.95 పాయింట్లు కోల్పోయి 23,842.65 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 23,907.40-23,555.60 పాయింట్ల మధ్య కదలాడింది.

సెన్సెక్స్ 30షేర్లలో 26 నష్టపోయాయి. మారుతీ సుజుకీ 4.61%, బజాజ్ ఫైనాన్స్ 2.8%, ఇండిగో 2.78%, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.64%, టీసీఎస్ 2.05%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2.02%, ఐటీసీ 1.82%, ఎర్నల్ 1.69%, హెచ్‌సీఎల్ టెక్ 1.45%, టైటన్ 1.45%, హెచ్‌యూఎల్ 1.3%, ఎం అండ్ ఎం 1.28%, ఇన్ఫోసిస్ 1.16%, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.1%, ట్రెంట్ 1.09% చొప్పున తగ్గాయి. ఐసీఐసీఐ బ్యాంక్ 2.16%, ఎన్‌టీపీసీ 1.54% మేర పెరిగాయి.

రంగాల వారీ సూచీలకొస్తే వాహన, ఇంధన, సేవలు, చమురు-గ్యాస్, ఐటీ, బీఎస్ఈ ఫోకస్డ్ ఐటీ రంగాలు డీలా పడ్డాయి. టెలికాం, యుటిలిటీస్, విద్యుత్ రంగాలు రాణించాయి. బీఎస్ఈలో 1,754 షేర్లు సానుకూలంగా, 2,640 షేర్లు ప్రతికూలంగా ముగిశాయి. 170 షేర్లలో ఎలాంటి మార్పు లేదు.

నేడు మార్కెట్లకు సెలవు: డా.బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా మంగళవారం స్టాక్ మార్కెట్లు, కరెన్సీ మార్కెట్లకు సెలవు. కమొడిటీ మార్కెట్లు సాయంత్రం 5 గంటల నుంచి పని చేస్తాయి.



# గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూపు ఛైర్‌పర్సన్‌గా పిరోజ్‌షా

ముంబయి: గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూపు సారథ్య బాధ్యతల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఆగస్టు 14 నుంచి గ్రూపు ఛైర్‌పర్సన్ బాధ్యతలను పిరోజ్‌షా గోద్రేజ్ స్వీకరించనున్నారు. ప్రస్తుతం గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూపునకు ఛైర్‌పర్సన్‌గా ఉన్న నాదిర్ గోద్రేజ్.. అప్పటి నుంచి గౌరవ ఛైర్మన్ హోదాలో ఉంటారు. నాదిర్ ఈ ఏడాది ఆగస్టులో 75 ఏళ్లు పూర్తయ్యాక పదవీ విరమణ చేయనున్నారు. అదే సమయంలో గోద్రేజ్ ఇండస్ట్రీస్, గోద్రేజ్ ఆగ్రోవెట్, గోద్రేజ్ కన్జూమర్ ప్రోడక్ట్స్, గోద్రేజ్ ప్రోపర్టీస్ బోర్డుల నుంచి ఆయన వైదొలుగుతారని గోద్రేజ్ ఇండస్ట్రీస్ తెలిపింది. అయితే ఆస్టెక్ లైఫ్ సైన్సెస్ ఛైర్‌పర్సన్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాధ్యతల నుంచి సోమవారమే నాదిర్ గోద్రేజ్ వైదొలిగారు.

నాదిర్ సోదరుడైన ఆది గోద్రేజ్ కుమారుడే పిరోజ్‌షా. ఆగస్టు 14 నుంచి గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూపునకు ఛైర్మన్ బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా గోద్రేజ్ ప్రోపర్టీస్, గోద్రేజ్ కేపిటల్, గోద్రేజ్ వెంచర్స్‌కు ఛైర్‌పర్సన్‌గా పిరోజ్‌షా కొనసాగుతారు.

గోద్రేజ్ ఆగ్రోవెట్‌కు ఛైర్‌పర్సన్‌గా నాదిర్ తనయుడు బుర్జిస్ గోద్రేజ్ బాధ్యతలు చేపడతారు. ఆగస్టు 14 నుంచి గోద్రేజ్ ఇండస్ట్రీస్ బోర్డులో నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా చేరుతారు. ఆస్టెక్ లైఫ్‌సైన్సెస్ ఎండీగా బుర్జిస్ తక్షణమే బాధ్యతల నుంచి వైదొలిగారని, బోర్డులో నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా కొనసాగుతారని గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూపు తెలిపింది.

# అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తి.. హయత్‌నగర్ అభివృద్ధికి రూ.1,160 కోట్లు

# నివాళులర్పించిన మల్‌రెడ్డి రాంరెడ్డి

## 'అరైవ్ – అలైవ్'తో రోడ్డు భద్రతా ప్రమాణం

## ట్రాఫిక్ కష్టాలకు చెక్.. త్వరలో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్



హయత్‌నగర్, ఏప్రిల్ 14 భారత శక్తి:

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనలో యువత భాగస్వాములు కావాలని మల్‌రెడ్డి రాంరెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా హయత్‌నగర్ బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో మార్పు విద్యతోనే సాధ్యమని, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం 'ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల'ను అందుబాటులోకి తెస్తోందన్నారు.

ట్రాఫిక్ ఫ్రీ హయత్‌నగర్..

నియోజకవర్గంలో రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం భారీ నిధులు కేటాయించిందని రాంరెడ్డి తెలిపారు.

డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్: చింతలకుంట నుంచి రేడియో స్టేషన్ వరకు రూ.950 కోట్లతో నాగ్‌పూర్ నమూనాలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నట్లు వెల్లడించారు.

రూ.200 కోట్లతో హామ్ రోడ్డు:లి హయత్‌నగర్ నుంచి కోహెడ ఫ్రూట్ మార్కెట్ వరకు రూ.200 కోట్లతో రహదారి పనులకు ఆమోదం లభించిందన్నారు.

నాలుగు వరుసల రహదారులు:లి సాగర్ రోడ్డులోని ఇంజాపూర్ వరకు, అలాగే తారామత్‌పేట్ వరకు 4 లేన్ల రోడ్లను నిర్మించి రవాణా కష్టాలను తీరుస్తామన్నారు.

అరైవ్ – అలైవ్.. ప్రాణం విలువైనది



రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా మాదిగ సంక్షేమ సంఘం చేపట్టిన "అరైవ్ --- అలైవ్" పోస్టర్‌ను వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, సీఐ నాగరాజుతో కలిసి రాంరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అందరితో రోడ్డు భద్రతా ప్రమాణం చేయించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా ఇంటికి చేరాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు చెన్నగోని రవి, శ్రీపాల్ రెడ్డి, శ్యామ్ చరణ్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, రమేష్, సురేష్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ మున్సిపల్ ఆఫీసులో అంబేద్కర్ జయంతి సంబురాలు

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు అర్పించిన అధికారులు

బడంగ్‌పేట్, ఏప్రిల్ 14: భారత శక్తి

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం అట్టహాసంగా జరిగినయి. ఈ



సందర్భంగా ఆఫీసు ఆవరణలో అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి అధికారులు, సిబ్బంది మొక్కులు చెల్లించుకున్నారు.

సామాజిక విప్లవకారుడికి నీరాజనం

దేశానికి దిక్సూచి లాంటి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. కులమతాలకతీతంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని చెప్పారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.హాజరైన అధికారులుఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యతో పాటు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు (ఉావీజం), డీఈ, ఏఈలు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు మరియూ ఆఫీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలను తమ వృత్తి బాధ్యతల్లో పాటిస్తామని ఈ సందర్భంగా వారంతా ఒట్టు పెట్టుకున్నారు.

# ధర్మారెడ్డి పల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

గజ్వేల్ , ఏప్రిల్ 14 (భారత శక్తి )



సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ముత్యాలు గౌడ్‌తో పాటు పాలకవర్గ సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు అంబేద్కర్ అందరి వాడని కొనియాడుతూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెజాల వెంకటేశం, హన్మంత రెడ్డి, కిషన్, జగన్, యాదగిరి, భూపాల్, కిష్టయ్య, శ్రీకాంత్, అశో



ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (భారత శక్తి): భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, చైతన్యపురి డివిజన్ నందు వారి విగ్రహానికి భారాస డివిజన్ సీనియర్ నాయకుడు పొంటి చంద్రశేఖర్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## పటాన్‌చెరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



పటాన్‌చెరు ఏప్రిల్ 14 భారత శక్తి

దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని.. మంగళవారం పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి, బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు.. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో.. ఎంపీడీవో యాదగిరి, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రుద్రారం శంకర్, వెంకటేష్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, అఫ్జల్, శ్రీ రాములు, పృథ్వీరాజ్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే పోలీసులకు దిక్సూచి

## కమిషనరేట్‌లో ఘనంగా బాబాసాహెబ్ జయంతి

## చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డీసీపీ ఇందిర

నేరడ్‌మెట్, ఏప్రిల్ 14 భారతశక్తి: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మల్కాజిగిరి అడ్మిన్ డీసీపీ ఇందిర పిలుపునిచ్చారు. మంగళవారం మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె నివాళులర్పించారు.

చట్టం ముందు అందరూ సమానులే..

ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం వల్లే దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే వారు రాజ్యాంగ విలువలను కాపాడుతూ, బాధితులకు అండగా నిలవాలని సూచించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని స్మరించుకున్నారు.

"అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే నేడు మనందరికీ రక్షణ కవచం. ఆయన



చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి." ¬ --- ఇందిర, అడ్మిన్ డీసీపీ

# అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యం.. సమానత్వమే రాజ్యాంగ మార్గం!

## మహేశ్వరం నియోజకవర్గంలో ఘనంగా 135వ జయంతి వేడుకలు

### పాల్గొన్న సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డి.

మహేశ్వరం, ఏప్రిల్ 14: భారత శక్తి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు నేటి సమాజానికి దిశానిర్దేశకమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఏఐసీసీ పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం మండల పరిధిలోని చిన్నతూప్ర గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం, సహపంక్తి భోజన కార్యక్రమానికి ఏఐసీసీ కార్యవర్గ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలి

బాలాపూర్, బడంగ్‌పేట్ డివిజన్లలో జరిగిన వేడుకల్లో పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. "రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత. బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలి" అని ఆమె పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ దేశానికి రెండు కళ్ల వంటి వారని, యువత విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

హాజరైన ముఖ్య నేతలు:

చిన్నతూప్రలో జరిగిన కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి, నాయకులు ఏనుగు జంగారెడ్డి, కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

బాలాపూర్, బడంగ్‌పేట్ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డితో పాటు నాయకులు బాలింగని జంగయ్య, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, సూర్ణగంటి విజయ్, గొరిగే శ్రీశైలం, నిరుడు శ్రీరాములు, కొప్పుల రాజు, పగడాల ఉమేష్, గిరికటి కృష్ణంరాజు గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి, సంరెడ్డి మహిపాల్ రెడ్డి, పెద్దబావి బాబు, ఇక్కె శ్రీను, నయన చారి, మనోహర్, గిరి ముదిరాజ్, అనురాధ, అమృత నాయుడు, అరుణ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనలో భాగస్వాములవుదాం: జీహెచ్ఎంసీ కమిషనర్

## ఘనంగా బాబాసాహెబ్ జయంతి వేడుకలు.. పన్ను చెల్లింపుదారులకు 5 శాతం రాయితీ

హైదరాబాద్, ఏప్రిల్ 14 భారతశక్తి:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.





ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన కృషి అమోఘమని కొనియాడారు. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలవాలని, పారదర్శకత, సేవా మనోభావంతో అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు కె.సత్యనారాయణ, ఎన్. రవికిరణ్, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ అబ్దుల్ వకీల్, పీఆర్వో ఖాజా మోజినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు పన్ను చెల్లింపుపై 5% రాయితీ

నగరవాసులకు మేలు చేకూర్చేలా జీహెచ్ఎంసీ 'ఎర్లీ బర్డ్' స్కీమ్‌ను అమల్లోకి తీసుకువచ్చింది. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు కమిషనర్ ప్రకటించారు.

ముఖ్య సమాచారం:

గడువు: ఏప్రిల్ 30, 2026 లోపు ప్రస్తుత ఏడాది పన్ను మొత్తం చెల్లించాలి.

నిబంధన: పాత బకాయిలు ఏవైనా ఉంటే వాటిని కూడా పూర్తిగా చెల్లించిన వారికే ఈ రాయితీ వర్తిస్తుంది.

చెల్లింపు మార్గాలు: MyGHMC యాప్, అధికారిక వెబ్‌సైట్, సిటిజన్ సర్వీస్ సెంటర్లు లేదా మీ-సేవా కేంద్రాల ద్వారా పన్ను చెల్లించవచ్చు.

నగర అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# ఈ దేశానికి మహాత్మాగాంధీ, అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారు

మొదటి పేజీ తరువాయి

బలహీన వర్గాలే ముందు భాగంలో నిలిచి పోరాటం చేశారు. ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన గద్దరన్న, మారుమూల పల్లెల్లో జయ జయహే తెలంగాణను మారుమోగించిన అందెశ్రీ ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు.

దళిత, గిరిజన సామాజిక వర్గానికి మంత్రిపదవులు, ఇతర పదవులు, అధికారులకు ప్రాధాన్యత విషయాల్లో గత ప్రభుత్వాలకు, ప్రజాప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతను పోల్చుకోవాలని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలోనే అత్యధిక ప్రాధాన్యత దక్కిందని అనేక ఉదాహరణలు చెప్పారు.

కులాల మధ్యన విభజన జరుగుతుందని, సమాజంలో మరింతగా అంతరాలు పెరుగుతున్నాయని ఆలోచన చేసి ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. దేశానికి భవిష్యత్తును అందించే దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల పేదలకు నాణ్యమైన విద్య అందడం లేదని, నాణ్యమైన విద్యను అందించడానికి అంబేద్కర్ గారి ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు.

"రాష్ట్రంలో ఇచ్చిన 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లలో అత్యధికంగా దళితులకు ఇచ్చాం. 67 వేల ప్రభుత్వ ఉద్యోగాలు నియమిస్తే అందులో 87 శాతం ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు ఉద్యోగాలొచ్చాయి. సివిల్ సర్వీసెస్ లో ప్రోత్సహించాలని రాజీవ్ గాంధీ అభయహస్తం కింద ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఒకవైపు అప్పులు, తప్పులను సవరిస్తూనే రాష్ట్రంలో పరిపాలనను చక్కబెడుతూ ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నాం. అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి అందించాలన్న మంచి లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఈ ప్రభుత్వం మనది. ప్రజల కోసం అందిస్తున్న ప్రజాపాలనను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉంది" అని ముఖ్యమంత్రి కోరారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితోనే విద్యా విముక్తి! అంబేద్కర్ జయంతి వేళ ఉత్సవ కమిటీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు గళం

## కార్పొరేట్ విద్యా దోపిడీపై సమరశంఖం.. సమాన విద్యే లక్ష్యంలి ప్రభుత్వ బడుల్లోనే పాలకుల బిడ్డలు చదవాలి: నందిగామ వెంకటేష్

హస్తినాపురం (హైదరాబాద్), ఏప్రిల్ 14: భారత శక్తి

భారత రాజ్యాంగ నిర్మాత, జ్ఞాన భాస్కరుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని హస్తినాపురంలో 'అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ' ఆధ్వర్యంలో విద్యా సంస్కరణలపై కీలక చర్చా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన లిఉత్సవ కమిటీ చైర్మన్ మరియు కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ అధ్యక్షులు చెన్నోజు శ్రీనివాసులులి, ప్రస్తుత విద్యా వ్యవస్థలో జరుగుతున్న అన్యాయాలను ఎండగడుతూ విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు.



విద్యా వ్యవస్థ.. క్యాపిటలిస్టుల గుప్పిట్లో!

నేటి విద్యా వ్యవస్థ పెట్టుబడిదారుల కబంధహస్తాల్లో చిక్కుకుని విలవిలలాడుతోందని చెన్నోజు శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్య అందరికీ సమానంగా అందాలంటే ప్రైవేట్ విద్యా సంస్థలను రద్దు చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన స్పష్టం చేశారు. కేవలం లాభాపేక్షతో నడుస్తున్న కార్పొరేట్ సంస్థల వల్ల పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, ఈ దోపిడీ ఆగాలంటే రాజ్యాంగ పరిరక్షణ వేదిక ద్వారా ఉద్యమించక తప్పదని శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

పాలకుల పిల్లలకు సర్కారు బడే దిక్కు కావాలి

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నందిగామ వెంకటేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి మనవడు చదివే బడుల్లోనే శ్రమజీవుల బిడ్డలు కూడా చదవాలని, ఆ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు ఉండాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి మొదలుకుని, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు, మనవలు కచ్చితంగా ప్రభుత్వ స్కూల్స్ మరియు కాలేజీల్లోనే చదవాలని, అప్పుడే ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

అక్షరాస్యత దిశగా అడుగులు..

బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెన్నోజు శ్రీనివాసులు కోరారు. ముఖ్యంగా:

రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలి.

సమాజాన్ని పట్టిపీడిస్తున్న మద్యాన్ని బంద్ చేసేందుకు సమష్టిగా పోరాడాలి.

డబ్బు, మద్యం పంచే నేరస్థులను రాజకీయాల నుండి తరిమికొట్టి, శ్రమజీవులే పాలకులు కావాలి.

ప్రజలు అడగని, ప్రాముఖ్యత లేని పథకాలు స్కాములుగా మారుతున్నాయని, ప్రజలకు కావాల్సింది కేవలం నాణ్యమైన విద్యేనని కమిటీ నేతలు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నేతలు మరియు పెద్ద సంఖ్యలో శ్రమజీవులు పాల్గొని అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతిజ్ఞ చేశారు.

# మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు

ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (భారత శక్తి):

మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్బంగా ఆర్కేపురం కాలనీ చౌరస్తాలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వున్న. గణేష్ నేత మాట్లాడుతూ, న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సంఘ సంస్కర్తగా, భారత రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. వారి దేశ సేవలు మరువలేనివి వారి జయంతి స్మరించుకుంటూ వారు వేసిన బాటలో వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్ల రవీంద్ర, శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, శ్రీ ఖిల్లా మైసమ్మ అమ్మవారి దేవాలయం చైర్మన్ సురేష్ కుమార్ , బొడ్డుపల్లి మహేందర్, సాయికుమార్, శ్యాంసుందర్ రావ్, మంచుకొండ శ్రీనివాస్ ,పి శ్రీనివాస్, పెద్దవూర సైదులు, పగిళ్ల భూపాల్ రెడ్డి, యాదవ రెడ్డి, జెల్ల జగన్నాథం, పగడాల ఎల్లన్న, వెంకట రమణారెడ్డి, లింగస్వామి గౌడ్, రామకృష్ణ గౌడ్ , మహమ్మద్, సందీప్, జహంగీర్, విప్లవ రెడ్డి, నరసింహ, యాదయ్య, శ్రీనివాస్ గౌడ్, విద్యాసాగర్ రావు, హంస భాస్కర్, నగేష్,పెద్ద ఎత్తున అంబేద్కర్ సంఘం నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు



# బాబా సాహెబ్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకం : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, భారతశక్తి: బాబా సాహెబ్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. లండన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయులు అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ లండన్‌లో ఉన్న సమయంలో ఎంతో ముఖ్యమైన పనులు చేశారు. ఆయన జీవితం లో లండన్ ఒక కీలకమైన దశగా చెప్పవచ్చన్నారు. అలాగే

బ్రిటిష్ పాలన విధానాలు, చట్టాలు గురింభారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకంగా ఉపయోగపడిందని,

లండన్‌లో అంబేద్కర్ విద్య, పరిశోధన, ఆలోచనా పరంగా తనను తాను తీర్చిదిద్దుకున్నారన్నారు. అదే ఆయనను భారత రాజ్యాంగ నిర్మాతగా నిలిపింది అని ఆయన అన్నారు.







# అంబేద్కర్‌కు మధుయాష్కి నివాళి

ఎల్బీనగర్ ఏప్రిల్ 14 భారత శక్తి:

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తమిళనాడులోని రాణిపేట జిల్లా కేంద్రంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు నరేష్ కుమార్‌తో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

?ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. రాజ్యాంగ రచన ద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వాన్ని కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశాభివృద్ధిలో అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy